www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
మంగళవారం
08-10-2024
సంపుటి : 01 | సంచిక : 156 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




### ఇద్దరు శాస్త్రవేత్తలకు
## వైద్య రంగంలో నోబెల్

- అమెరికాకు చెందిన కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌లకు పురస్కారాలు
- స్టాక్‌హోంలో ప్రకటించిన నోబెల్ బృందం
- నేడు భౌతికశాస్త్రంలో ప్రకటన
- అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు

2



### 2026 నాటికి మావోయిస్టు రహిత దేశంగా భారత్

- తీవ్రవాదం తుదిదశకు చేరుకుంది
- నక్సలైట్లే దేశాభివృద్ధికి అతిపెద్ద అడ్డంకి
- మానవహక్కుల ఉల్లంఘనదారులు వారే
- సీఎంల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

2




### పోలవరం సవరించిన వ్యయ అంచనాలకు
## కేంద్రం ఆమోదం

- మోదీతో చర్చలు ఫలవంతం
- రాష్ట్రంలోని పరిణామాలను వివరించా
- ఏపీ సీఎం చంద్రబాబు

2





### వరద నష్టం పనులకు రూ.11,713.49 కోట్లు
# విడుదల చేయండి..

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి..
- ఎల్‌డబ్ల్యూ ఈలో ఆ మూడు జిల్లాలలను తిరిగి చేర్చండి...
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి...
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**దిల్లీ:**

తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతి చెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని..

మిగతా2లో...

### హైదరాబాద్ సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చండి

* కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ వినతి



2

# మీకు కష్టమొస్తే.. మేమున్నాం..

- మాల్దీవులకు మోదీ భరోసా
- భారత టూరిస్టులు మా దేశానికి రావాలి
- న్యూదిల్లీ మాకు విలువైన భాగస్వామి
- మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు

**దిల్లీ:**

భారత టూరిస్టులు తమ దేశంలో పర్యటించాలని మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆహ్వానించారు. ఆయన నాలుగు రోజుల పర్యటన కోసం భారత్ కు వచ్చారు. ఈసందర్భంగా...

మిగతా2లో...






మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

### అందరి ఆమోదంతోనే
## మూసీ పునరుద్ధరణ..చెరువుల రక్షణ

* హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్ - వాటిని మాయం చేస్తే ఎలా?
* నగరాన్ని కాపాడుకునేందుకు నిర్మాణాలు కూల్చక తప్పదు
* ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా
* విపక్షాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపాటు

2





### నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 114 | ₹ 136 |

| స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|
| ₹ 197 | ₹ 224 |

# గురుకులాల్లో ఎంసెట్ , నీట్ కోచింగ్

- బీసీ గురుకులాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి
- గురుకుల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- హాస్టల్ వార్డెన్ ల ప్రమోషన్ల పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం..
- బీసీ గురుకులలో ఈ నెల 15-31 లోపు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలి
- బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




**విశ్వంభర, హైదరాబాద్:** ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం విద్య కు ప్రథమ స్థానం కల్పిస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బంజారాహిల్స్ లోని కొమురంభీమ్ భవన్ లో జరిగిన బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో గురుకులాల పనితీరు పై వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ లకి మించి తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు రాబోతున్నాయని ఇందుకోసం ఈ సంవత్సరానికి 5 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. బీసీ గురుకులాలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండాలని ఈ సంవత్సరానికి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. అధికారుల పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. మెస్ ఛార్జీల పెంపు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు అదనపు కరికులం యాక్టివిటీస్ దృష్టి సారించాలని సూచించారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రస్తుతం మోడల్ స్కూల్ లో అమలవుతున్న మాదిరి గురుకులాల్లో కూడా పదవ తరగతి ఉత్తీర్ణత కాగానే నేరుగా ఇంటర్మీడియట్ కి వెళ్ళేలా విద్యాశాఖకు ఆదేశాలు ఇచ్చారు. గురుకులాల్లో ఇంటర్మీడియట్ కంప్యూటర్ తో పాటు అన్ని కోర్స్ లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు రెడ్ క్రాస్, ఎన్సీసీ , ఎన్ఎస్ఎస్ , స్కాట్స్ అండ్ గైడ్స్ లలో ప్రతి విద్యార్థి రెండిటిలో ఉండేలా చూడాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం సూచించారు. అన్ని గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్ , నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. గురుకులాల్లో ఏఎన్ఎం లు విధిగా విద్యార్థుల ఎత్తు, బరువులు కొలవడంతో పాటు రక్తహీనత లేకుండా చూడాలని సూచించారు. గురుకుల సమస్యల పై ఎమ్మెల్యే ,ఎంపి ఆ జిల్లా మంత్రి ,ఎమ్మెల్సీ లు వారి నిధుల నుండి కేటాయించేలా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 15 31 లోపు ప్రతి గురుకులాల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని వారి నుండి సలహాలు సూచనలు తీసుకొని ఫీడ్ బ్యాక్ అందించాలన్నారు. దసరా పండగ లోపు రెంటెడ్ గురుకుల భవనాలకు 50 శాతం అద్దె చెల్లిస్తామని యజమాని తో మాట్లాడి భవనాల్లో మౌలిక వసతులు కల్పించేలా వారితో మాట్లాడాలని సూచించారు.

విద్యార్థులు క్రీడలు , కల్చరల్ యాక్టివిటీస్, ఫిజికల్ ఫిట్‌నెస్ , వ్యాసరచన పోటీలు ఏదైనా అంశంపై డిబెట్ లు ,సైన్స్ ఇన్నోవేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్టడీ సర్కిళ్ల ద్వారా మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేయాలని , రికార్డు ఆన్లైన్ క్లాస్ లు నిర్వహించాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి గురుకుల లో బాక్స్ ఏర్పాటు చేసి ఆర్సీఓ లు పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల లకు స్థల పరిశీలన చేయాలని త్వరలోనే భావనల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని గురుకులాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని 11 వందల కోట్లతో 25 వేల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామని 19 వేల మందికి ప్రమోషన్లు, 35 వేల మందికి బదిలీలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు . ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో నియామకాలు పూర్తి చేశామన్నారు. దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న మోడల్ స్కూల్ సిబ్బందికి కూడా బదిలీలు పూర్తి చేశామని తెలిపారు.

ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు , ఎంబీసీ కార్పోరేషన్ ఎండీ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, అడిషనల్ డెరైక్టర్ చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్ సంధ్య, నాయి బ్రాహ్మణ ఎండీ ఇందిరా ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డిబిసిడివొస్, ఏడిబిసిడివొస్, ఆర్సివోస్, డిసివోస్, ప్రిన్సిపల్స్ ,హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు.

---

## బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం..

# నిర్దాక్షిణ్య పాలనకు సంకేతం

**- దాసోజు శ్రవణ్**



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.5 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌తో మూసీ నది అందాల ప్రాజెక్టును ప్రతిపాదించినప్పటికీ, ఈ ప్రాజెక్టు అమలులో లక్షలాది మంది నిరుపేద కుటుంబాలను పునరావాసం లేకుండా బలవంతంగా వెళ్ళగొడుతుండటం, వారి ఇళ్లను కూల్చివేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రవణ్ దాసోజు విమర్శించారు. జీవో నం.477పై టీఆర్ ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్ సవివరమైన ప్రకటన విడుదల చేశారు.

బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం నిర్దాక్షిణ్య పాలనకు సంకేతం...

రాష్ట్ర ప్రభుత్వం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహా బుల్డోజర్ విధానాన్ని అనుసరిస్తూ, మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలను రాత్రికి రాత్రే బలవంతంగా వెళ్ళగొడుతూ, వారి ఇళ్లను కూల్చివేయడం, ఇందిరా గాంధీ ఇచ్చిన "రొటి, కపడా, మకాన్" హామీని తారుమారు చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పర్యావరణవేత్తలు మరియు ప్రజలతో సంప్రదింపుల లోపం..

మూసీ నది ప్రాజెక్టు పర్యావరణవేత్తలు, పట్టణ ప్రణాళికకర్తలు, మరియు ప్రభావిత వర్గాలతో సరైన స్థాయిలో సంప్రదింపులు లేకుండా చేపట్టడం ప్రజాస్వామ్య పద్ధతులను తారుమారు చేసే చర్య అని డాక్టర్ శ్రవణ్ విమర్శించారు. పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల జీవనోపాధిపై దీని ప్రభావాన్ని వివరించారు.

ఆర్ఎఫ్‌సీటీఎల్ఏఆర్ ఆర్ చట్టాన్ని పాటించకుండా బుల్డోజర్ పాలన..

జీవో నం. 477 జారీ చేసి ఆర్ఎఫ్‌సీటీఎల్ఏఆర్ఆర్ చట్టాన్ని పాటించకుండా ప్రభుత్వం జరిపిన ఈ చర్యలు ప్రజల హక్కులను కించపరిచే విధంగా ఉన్నాయని డాక్టర్ శ్రవణ్ అన్నారు. ఈ చట్టం మణ్మోహన్ సింగ్, సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రూపొందించబడింది, ఇది ప్రజల పునరావాసానికి సంబంధించిన ప్రధాన చట్టమని ఆయన గుర్తుచేశారు.

తప్పుపట్టిన అడ్మినిస్ట్రేషన్ మరియు సెర్ప్ నియామకం రాజకీయ నాయకుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం, ఈ ప్రాజెక్టు పర్యవేక్షణకు సెర్ప్ అధికారి నియామకాన్ని చేయడం ద్వారా మునిసిపల్ అంశాలకు సంబంధించిన మెప్మా అధికారి స్థానంలో తప్పుగా వ్యవహరించింది. పట్టణ ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టుకు పట్టణ వాసుల పై ప్రయోజనం కలిగే విధంగా వ్యవహరించలేకపోయిందని విమర్శించారు.

ప్రజల హక్కుల ఉల్లంఘన..

మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు చట్టబద్ధంగా ఉన్న వారు, వారు ఆ స్థలాన్ని కొనుగోలు చేసి, సంవత్సరాలుగా పునరావాసం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభుత్వం వారి ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చివేయడం, పునరావాస ప్రణాళిక లేకుండా వారి హక్కులను దారుణంగా ఉల్లంఘించడం అని డాక్టర్ శ్రవణ్ అన్నారు.

ప్రతిపాదనలు..

జీవోనం. 477ను వెంటనే రద్దు చేయాలి.

ప్రభావిత వర్గాలతో నేరుగా సంప్రదింపులు జరిపి వారితో నేరుగా మాట్లాడాలి.

పూర్తిస్థాయి పునరావాస ప్రణాళికను రూపొందించి పారదర్శకతతో ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

రూ. 1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు ఖర్చు వివరాలను పూర్తిగా వివరించి ప్రజలకు తెలియజేయాలి.

మూసీ నది పునరుద్ధరణ ప్రజల, పర్యావరణ పరిరక్షణ కోసం..

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల హక్కులను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకత మరియు బాధ్యత చూపించాలని డాక్టర్ శ్రవణ్ దాసోజు గారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డ్‌పై ఎలాంటి దరఖాస్తు విడుదల చేయలేదు

*** వదంతులు నమ్మొద్దు**

***రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన**

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందేందుకు పౌరసరఫరాల శాఖ దరఖాస్తులు విడుదల చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న వదంతులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. తెలుగు భాషలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అప్లికేషన్‌ను ఇప్పటి వరకు రూపొందించలేదని స్పష్టం చేసింది. ఫ్యామిలీ డిజిటల్ కార్డుపై ఎలాంటి దరఖాస్తులు స్వీకరించడం లేదని తెలిపింది. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం తెలుగులో ఒక అప్లికేషన్ రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడాన్ని ప్రభుత్వం గమనించింది. గ్రామాల్లో రేషన్ కార్డు లేని కుటుంబాలు ఆ దరఖాస్తు పూర్తి చేసి ఆధార్ సంఖ్య, సభ్యుల జనన ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ ఫొటో జత చేసి స్థానిక వీఆర్ఓలకు ఇవ్వాలని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కొంత మంది దళారులు లబ్ధిదారులతో దరఖాస్తులు నింపిస్తున్నారు. మండల కేంద్రాల్లో జిరాక్స్ సెంటర్లు, తహసీల్దార్ కార్యాలయాల వద్ద హడావుడి కనిపిస్తోంది. ఈ విషయం ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించి, కుటుంబ డిజిటల్ కార్డుల కోసం దరఖాస్తు చేయడానికి పౌరసరఫరాల శాఖ ఎటువంటి దరఖాస్తు రూపొందించలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ప్రకటన విడుదల చేశారు. దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఎందుకు?: ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్ కోసం ఒకటి, ఆరోగ్యానికి మరొకటి, ఇతర పథకాలకు ఇంకోటి ఇలా వేర్వేరుగా కార్డులున్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్ధిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలుండేలా ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకు వస్తోంది. పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రలో అధ్యయనం చేసి సీఎంకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. గత పది రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి డిజిటల్ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. ఆయా రాష్ట్రాల్లోని మేలైన అంశాలు తీసుకొంటూ, కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కివచ్చినా, కొన్ని మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.



కొత్తపేట, చైతన్యపురి డివిజన్లోని పలు దుర్గా మాత మండపాలను టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- విశ్వంభర, కొత్తపేట









విశ్వంభర V3 NEWS

# హర్యానా, కాశ్మీర్ ఎన్నికల్లో బీజేపీకి ఎదురుదెబ్బ

**2024లో మొదటిసారి ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. 2024 ఎన్నికల తర్వాత జరిగిన పరిణామాలు ఆ పార్టీని ఇరుకున పెట్టాయి . ముఖ్యంగా కాశ్మీర్ రాష్ట్రంలో 2016 తరువాత ఎన్నికలు కావడం , మొదటిసారి 370 అధికరణ రద్దు తర్వాత ఎన్నికలు జరగడం వంటి అంశాలు ఆ పార్టీని ఇరుకున పెట్టాయి. ఈ ఎన్నికల ఫలితాల తరువాత నరేంద్ర మోడీ గ్రాఫ్ తగ్గిందా అని పలువురు రాజకీయ విశ్లేషకులు సైతం చర్చించుకోవడం గమనార్హం . కానీ ఈ ఓటములకు చాలా కారణాలు ఉన్నాయి..**



భారతీయ జనతా పార్టీ 2024 పార్లమెంట్ ఎన్నికలో ఉత్తరభారత దేశంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కొంత మేరకు మాత్రమే సీట్లను సాదించగలిగింది. దీనికి చాలా రాజకీయ , సామాజిక అంశాలు ముడిపడి ఉన్నాయి . దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం , ద్రవ్యోల్బణం , నిత్యావసర సరుకుల అధిక ధరలు , దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులువంటివి ఉత్తర భారతదేశంలో ప్రజలను తీవ్రంగా ఆలోచింప చేస్తున్నాయి.. ఈ తరుణంలో బీజేపీ , రాష్ట్రాల ఎన్నికలో సైతం కేవలం జాతీయ అజెండాను మాత్రమే ముందుకు తీసుకెళుతూ రాష్ట్రాల సమస్యలను పట్టించుకోకపోవడం వలన ప్రజలు రాష్ట్రాల ఎన్నికల్లో జాతీయ పార్టీల వైపు మొగ్గు చూపటం లేదు .కాంగ్రెస్ , అక్కడి ప్రాంతీయ పార్టీలు ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం నింపి ఎన్నికల్లో భారీగా లబ్ది పొందుతున్నాయి. దేశంలోని చాలా రాష్ట్రాలలో , ఆయా రాష్ట్రాల బీజేపీ నాయకత్వం సైతం స్వయం ప్రకాశవంతంగా లేదు . కేవలం అగ్ర నాయకత్వంలోని అమిత్ షా , మోడీ , జేపీ నడ్డాలాంటి వారిపై పూర్తిగా ఆధారపడడం వలన ప్రాంతీయ అభివృద్ధిని కానీ, సమస్యలను కానీ ప్రజలలోకి తీసుకెళ్లలేకపోవడం వలన ఈ ఓటములు బీజేపీకి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలో వెంటాడుతున్నాయి . జాతీయ ఎన్నికల్లో సత్తా చాటుతున్న బీజేపీ రాష్ట్రాల ఎన్నికలకు వచ్చేసరికి వెనకపడుతోంది. కేవలం ఎన్నికల్లో మత రాజకీయాలు , సనాతన ధర్మం , పాకిస్తాన్ అంశాలను ప్రజలోకి తీసుకువెళ్లడం తప్ప అసలు అక్కడి స్థానిక అంశాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.

హర్యానా రాష్ట్రంలో తీవ్రంగా నిరుద్యోగ సమస్య ఉంది .దీనికి తోడు అక్కడి జాట్ సామాజికవర్గం పూర్తిగా బీజేపీకి దూరమవుతూ వస్తోంది. జేజేపీ , ఐ ఎన్ ఎల్ డీ లాంటి పార్టీలు బీజేపీ కూటమి నుండి బయటకి రావడం, స్థానిక రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలన బీజేపీకి ఎదురుగాలి తగిలింది .మల్ల యోధులకు పెట్టింది పేరు హర్యానా. ఇటీవల రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (WFI) లో అనేక ఆక్రమణలు , మహిళల పట్ల వివక్ష వంటి ఆరోపణలు వెలుగులోకి రావడంతో అనేక మంది మల్ల యోధులు రాజధాని నగరమైన ఢిల్లీ లో నిరసనలు ధర్నాలు చేశారు. మను బాకర్ , బజరంగ్ పూనియా, వినీష్ ఫోగట్, అన్షు మాలిక్ తదితరులు నిరసనలు తెలియచేశారు. ఈ అంశాన్ని కేంద్రం సైతం నిర్లక్ష్యం చేయడంతో అక్కడి మల్ల యోధులు బీజేపీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు .మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్ పై తీవ్ర వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా తెలియచేసింది ఈ విధంగా హర్యానాలో బీజేపీకి ఓటమి తప్పలేదు .రైతుల సమస్యను పరిష్కరించి జాట్లను మళ్లీ దగ్గరకు చేర్చుకొని ఉంటే బీజేపీ స్థాయి మరోలా ఉండేదని విశ్లేషకులు భావిస్తున్నారు .

ఇకపోతే జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ఎన్నికలు చాలా కీలకమైనవి . 370 అధికరణ రద్దు తర్వాత జరుగుతున్న ఎన్నికలు . వాస్తవానికి కేంద్రం అనేక అభివృద్ధి పనులను , భారీ నిర్మాణాలను కాశ్మీర్లో చేపట్టింది. చీనాబ్ నదిపై భారీ వంతెనలను , కాశ్మీర్ స్మార్ట్ సిటీ , శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారీ సొరంగాలు నిర్మించింది . కానీ అవి స్పష్టంగా ప్రజలలోకి తీసుకువెళ్లడంలో విఫలమైంది . అక్కడి ప్రజలు శాంతి , స్థానికత , స్వావలంబన వంటి అంశాలనే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు . 370 అధికరణ రద్దు తర్వాత వారు తమ అధికారాలను కోల్పోయామనే భావనలో ఉన్నారు . కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సైతం పలుమార్లు పార్లమెంట్లో కాశ్మీర్ కి తిరిగి రాష్ట్ర హోదాను కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయనందు వలన ఎదురు దెబ్బ తగిలింది . కాశ్మీర్లో ఇంకా అశాంతి కొనసాగుతూనే ఉంది . దీనికి తోడు అక్కడి స్థానిక నేతలు ఈసారి భారీగా పోటీ చేశారు. భారీగా ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలో నిలబడ్డారు . కాంగ్రెస్ + నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రజల్లో రాష్ట్ర హోదాపై బలంగా తీసుకెళ్లింది . జమ్మూలో సైతం భారీగా హిందూ ఓటు బ్యాంకు ఉన్నపటికీ అక్కడి స్థానిక నేతలకు ముఖ్యంగా కాశ్మీర్ పండిట్లకు టిక్కెట్లు నిరాకరించింది . దీనితో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. దీనితో జమ్మూలో సైతం బీజేపీ కొన్ని స్థానాలు గెలిచినా పూర్తిగా నిలబెట్టుకోలేకపోయింది .

ఇప్పటికైనా బీజేపీ అగ్ర నాయకత్వం ఆయా రాష్ట్రాల అవసరాలను స్థానిక అంశాలను ప్రజలోకి తీసుకువెళ్తే పుంజుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు . రాష్ట్రాల బీజేపీ నాయకత్వాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని భావించాలి . ఎన్నికల ప్రచారాల్లో అర్ధంపర్థం లేని సంభాషణలు మాని, స్థానిక అంశాలను ప్రజలోకి తీసుకువెళ్లాలి . ప్రాంతీయ పార్టీలు పరిపాలిస్తున్న, బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఢిల్లీ , బెంగాల్ , తెలంగాణ , తమిళనాడు ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్ తో లాలూచి రాజకీయాలు మానుకొని అవసరాన్ని బట్టి ప్రజల వైపు నిలబడాలి . నవంబర్లో జరిగే మహారాష్ట్ర ఎన్నికలోనైనా బీజేపీ తన వ్యూహాలను మార్చుకొని ముందుకు సాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు . మహారాష్ట్రలో సైతం ఇదే ఓటమి చవిచూస్తే మాత్రం 2029 దేశ సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి ఇది నాంది అవుతుంది.



- కన్నోజు శ్రీహర్ష
ఫోన్: 89 85 13 00 32

# అక్షరమే ఆయుధం... ఆదర్శ ప్రస్థానం

## కాలి నడక నుంచి కారెక్కేదాకా బతుకుపోరు

## బంజారా మహిళా ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ విజయగాథ

**బల్లూనాయక్ తండా నుండి భాగ్యనగరి దాకా పయనం ..కాలినడక నుంచి కారెక్కేదాకా బ్రతుకుపోరు సాగించిన సూర్య ధనంజయ్ సాహిత్య రంగంలో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఆడపిల్లల్ని కన్నందుకు అక్కడి తల్లిదండ్రుల హృదయాలు బరువెక్కుతాయి. వారిని చంపలేక, సాదలేక పురిట్లోనే అమ్మేస్తూ ఉంటారు. ముక్కుపచ్చలారని పసి పిల్లల పెళ్లి చేసి వారి బరువు దించేసుకుంటారు. అమాయకత్వం, మోసపోవడం, వారి జీవితాల్లో భాగమైపోతూ ఉంటాయి. కన్నీళ్లు.. కష్టాలు, వారి చిరునామాగా మారిపోతుంటాయి. నాగరిక ప్రపంచానికి దూరంగా, తమదైన వస్త్రధారణతో, చేతినిండాసింగాణీ గాజులు, కాళ్లకు కడియాలు, ధరించి ప్రకృతి నాట్యం చేసినట్టుగా ఉండే వారి బతుకులు అవిద్య, అభివృద్ధి లేమితో కొట్టుమిట్టాడుతుంటాయి. ఈ విషయాలన్నింటినీ మనం ఎన్నో సార్లు టీవీల్లో చూసి, దినపత్రికలలో చదివి బాధపడి ఉంటాం. ఇది ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బంజారా స్త్రీల జీవన చిత్రం.**

ఇలాంటి పరిస్థితులలో ఎన్నో ఆటంకాలు తట్టుకుని, మరెన్నో సమస్యలు ఎదుర్కొని, అక్షరాల మాటున దాగిన ఆంక్షలను అధిగమించి, నల్గొండ జిల్లాలోని ఒక మారుమూల తండాలో బతికే గిరిజన యువతి ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖలో ప్రొఫెసర్ గా తెలుగు శాఖ అధ్యక్షురాలుగా నియమితురాలై చరిత్ర సృష్టించారు. " ఆ చరిత్రపేరే "బంజారా అక్షర దివిటీ" గా ప్రసిద్ధి చెందిన ప్రొఫెసర్ సూర్య ధనంజయ్.ఇదంతా కలిసొచ్చిన కాలం కాదు, కష్టాలను, కన్నీళ్లను దిగమింగుకుని,కాలి నడకనుండి కారు ఎక్కిన దాకా జరిగిన బ్రతుకు పోరాటం. ఆ పోరాటాన్ని చదువు అనే ఆయుధంతో గెలిచి నిలిచి "భల్లు నాయక్ నుండి భాగ్యనగరి దాకా సాహిత్య బాటలు వేశారు.

నువ్వు ఎవరు? అంటే ఫలానా వారి భార్యను, బిడ్డను, అని కాకుండా తనకంటూ ఒక అస్తిత్వాన్ని ఏర్పరుచుకుని, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా తెలుగుశాఖ అధ్యక్షురాలిగా (ప్రస్తుతం మాజీ) ప్రసిద్ధి చెందిన "ఆత్మ గౌరవ ప్రతీక సూర్య.. తెలుగు భాష సరిగా అర్థం కాని స్థితి నుండి తెలుగు భాషలోనే డాక్టరేట్ సాధించి ఖండాంతరాలను దాటిన ధైర్యం ఆమె సొంతం.

నల్గొండ జిల్లా మిర్యాలగూడకు 15 కిలోమీటర్ల దూరంలోని ఒక మారుమూల లంబాడి తండ అయిన బల్లూ నాయక్ తండా లో జన్మించారు. తల్లి ద్వాలిభాయి. తండ్రి బల్లు నాయక్ (తన తండ్రి పేరుతోనేఆ తండా ఏర్పడింది) 10 మంది సంతానంలో, ఏడుగురు ఆడ పిల్లల్లో ఒకరు సూర్య. తన రెండో తరగతి పూర్తి కాగానే ఊర్లో పాఠశాల తీసేసారు. అప్పుడు తను పక్క తండాలో ఐదో తరగతి వరకు చదువుకున్నారు. అది క్రిస్టియన్ మిషనరీ నడిపిన స్కూల్. అప్పటికి ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే మిర్యాలగూడకు ప్రతి రోజూ నడిచే వెళ్ళాలి. తల్లి భయపడింది. కానీ గురువుల ప్రోత్సాహంతో తను మిర్యాలగూడలో ఉన్నత పాఠశాలలో చేరారు. ప్రతిరోజు ఇంటి నుండి మిర్యాలగూడ వరకు నడిచి వెళ్లి చదువుకునేవారు. పదవ తరగతిలో ఎస్సీ హాస్టల్లో చదివారు. చిన్నప్పటి నుంచి కూడా సూర్య చాలా చురుకైన అమ్మాయి. ఏది చెప్పినా దాన్ని బాగా గుర్తుంచుకొని చదువుకునేవారు. ఆ పట్టుదల ఆమెను చదవడానికి ప్రేరేపించింది.ఇంటి దగ్గర అమ్మ వాళ్ళు పెళ్లి చేస్తాం అనడంతో బాగా ఇబ్బంది పడ్డారు. అయినప్పటికీ ఇంటర్ ఫస్టియర్ లో తన వివాహం ధనంజయ్ తో జరిగింది. బాబు జన్మించడంతో తన చదువు మధ్యలోనే ఆగిపోయింది.

భర్త ధనంజయ్ ప్రోత్సాహంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 198990లో అడ్మిషన్ వేసి డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఆంధ్ర మహిళా సభ కళాశాలలో టీచర్ ట్రైనింగ్ (బీఈడీ ) పూర్తి చేశారు. అప్పుడే తనకు ఏదైనా సాధించగలను అనే ఆత్మవిశ్వాసం కలిగింది. తర్వాత తనకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం వచ్చినప్పటికీ వెళ్లకుండా, కోఠీ ఉమెన్స్ కాలేజీలో ఎం.ఏ పూర్తి చేశారు. బీఎల్ఐసి ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు. చదువంటే అమితమైన ఆసక్తి ఏర్పడింది. ఒకవైపు పిల్లల్ని చూసుకుని మరోవైపు చదువు కొనసాగించారు.

కేవలం 18 నెలల్లోనే తన ఎం.ఫిల్ డిగ్రీని పూర్తి చేశారంటే చదువంటే ఎంతిష్టమో ఒకసారి మనం గమనించవచ్చు. ఎం.ఫిల్ లో '"రామాయణ అరణ్యకాండలోని ఆశ్రమాలు శ్రీరాముని దర్శనాలు" అనే అంశంపై ఆచార్య రఘుమారెడ్డి మార్గదర్శనంలో పూర్తి చేశారు. తర్వాత తనకు ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం తన పట్టుదలకు నిదర్శనం. స్కూల్ అసిస్టెంట్ గా,జూనియర్ లెక్చరర్ గా, డిగ్రీ లెక్చరర్ గా ఉద్యోగాలు వచ్చాయి. డిగ్రీ లెక్చరర్ గా సదాశివపేటలో జాయిన్ అయ్యారు. తర్వాత తను ప్రొఫెసర్ ఎన్ఆర్. వెంకటేశం చేసిన పీహెచ్‌డీ గ్రంథం బుడిగ జంగాల సాహిత్యాన్ని గమనించి "నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ" అనే అంశాన్ని ఎంచుకుని. ఆచార్య మసన చెన్నప్ప గారి మార్గదర్శనంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

ఈ పుస్తకం బంజారా జీవితానికి, ఆచార సంప్రదాయాలకు ఆత్మ వంటిదని సూర్య భావించారు. 1999లో భయం భయంగా మొదటి గిరిజన అసోసియేట్ ప్రొఫెసర్ గా ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టారు. తెలుగు శాఖ స్థాపించిన 80 సంవత్సరాల వరకు గిరిజన అమ్మాయి అసోసియేట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం పొందలేదు, మొదటి గిరిజన యువతిగా చరిత్ర సృష్టించారు సూర్య ధనంజయ్. అక్కడ ఉన్న యూనివర్సిటీ ఆచార్యులు అందరూ ఆమెకు ప్రోత్సాహాన్ని అందించారు. కసిరెడ్డి వెంకటరెడ్డి, మసన చెన్నప్ప, కుసుమా రెడ్డి, డాక్టర్ చింతల యాదయ్య, ముదిగొండ శివప్రసాద్, ఎన్.గోపి ఎంతోమంది. ప్రొఫెసర్లు తనకు ధైర్యం చెప్పి ముందుకు నడిచేలా వెన్నంటి ఉండేవారని చెబుతారు సూర్య.



ఆమె సృజించిన సాహిత్యం మట్టి నుండి పుట్టింది. తన మూలాలను, అస్తిత్వాన్నే తట్టిలేపింది. బంజారా పాటలు పాడడానికి బంజారా డ్రస్ వేసుకోడానికి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు ఆచార్య సూర్య. అందుకే "తాంగ్డి"అనే పేరుతో బంజారాల జీవన చిత్రణకు ప్రతీకగా 16 వ్యాసాలు ప్రచురించారు. ఇందులో వారి పండుగలు, ఆచార వ్యవహారాలు, వేషం, భాష, వస్త్రధారణ, ఆభరణాలకు సంబంధించిన విషయాలన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ పుస్తకానికి ఒక ప్రత్యేకత ఉంది అదేమిటంటే అమెరికన్ ఫోక్ లోర్ సొసైటీ వారు నిర్వహించిన అమెరికాలోని సదస్సుకు హాజరై "భారతీయ సంస్కృతిలో బంజారాల వస్త్ర ఆభరణాలు ప్రాముఖ్యత" అనే అంశంపై పత్ర సమర్పణ చేసి ఎందరో విదేశీ మేధావుల్ని భారతదేశం వైపు చూసేలా చేసింది ఈ వ్యాసం. మరొక అద్భుత రచన "బంజారా నానీలు" నానీల నాన్నగా పిలిచే ఆచార్య ఎన్.గోపి ప్రేరణతో ఈ పుస్తకం రాశారు. ఇందులో బంజారాల వ్యధ , గాథలు మనకు తారసపడతాయి.

ఖాళీ (జాకెట్), పీడియా (లంగా) అంటూ 108 అద్భుతమైనటువంటి బంజారా నానీలు రాసింది. బంజారా వాచీలు సంకలనం, ఎం ఫిల్, పి.హెచ్.డి. పుస్తకాలను సినారె, ఆచార్య ఎన్.గోపి చేతుల మీదుగా రవీంద్రభారతిలో ఆవిష్కరించింది. గోపి తనను కూతురులాగా చూసేవారు అని చెప్పుకుంటారు సూర్య. 2016 నుండి రాస్తున్న కథలలో బంజారాల బతుకు చిత్రణ, శ్రమైక జీవన సౌందర్యం అంశాలు ఎక్కువగా కనిపిస్తాయి. "ఝోళీ" (ఊయల) ఆడపిల్లలను అమ్ముకోవద్దు. వారిని రక్షించుకుందాం అనే ఇతివృత్తంతో ఈ కథ రాశారు. ఈ కథ 2017 సెప్టెంబర్లో 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమై ఎంతోమంది. విమర్శకుల మన్ననలు చూరగొంది. ప్రస్తుతం ఇది గూడూరి సీతారాం ఉత్తమ కథా పురస్కారానికి ఎంపికైంది. ."చతురాయ్ కి బహుమాన్" అనే హిందీ కావ్యాన్ని "చతురాయ్ కి బహుమాన్" అనే పేరుతో తెలుగులో కూడా అనువదించారు.

సినారె సాహితీ వైభవం, తెలంగాణ సాహిత్యం సమాలోచనం, సూరేళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం విజ్ఞానసర్వస్వం "శత వాసంతిక" పుస్తకాలకు కూడా సంపాదకత్వం వహించారు . డెబ్బైకి పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పత్ర సమర్పణ చేశారు సూర్య.ఇలా వీరి జీవితం నిరంతర సాహితీ రచనలతో, అనేక సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎంతో మంది గిరిజన, దళిత వర్గాల అమ్మాయిలకు స్ఫూర్తివంతంగా నిలిచారు.

ఆడపిల్లలు యాచించే స్థితిలో కాకుండా శాసించే స్థితిలో ఉండాలని తల్లి ద్వాలిభాయి మాటల్ని ఆమె ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారు. ఆచార్య సూర్య ధనంజయ్ స్ఫూర్తితో మరింత మంది బంజారా స్త్రీలు , విద్యా , సాహిత్య రంగంలోకి వచ్చి వీరి జీవితాన్ని ఆదర్శంగా స్వీకరిస్తారని ఆశిద్దాం...

# నూరు పూలు వికసించనీయ్!!



మొగ్గ తనను తాను
లోకానికి
పరిచయంచేసుకునే
పరిమళ గోత్రోద్భవ!

పూవు మనిషి మనస్తత్వాన్ని
ప్రభావితం చేసే ఒక
మంత్రోపదేశ సందేశం

జాతులు వర్ణాలు వేరయినా
మూలంలో ఒకటే! తాను
లతాంత కుసుమ కులోద్భవ!

పూలతో సహవాసం చేసినా
మనిషికెందుకు పూల
మృదు స్వభావం అంతగా
అబ్బలేదు? నరుడెంత
మందభాగ్యుడో ?
సోయగాల ప్రసూనాలు
ప్రేమకు ప్రేరణ కలిగించే
హృదయ గీతములై
వికసిస్తాయి!
పూల మనసు ఎంత
విశాలమో?

పూవు అమరికనే
ప్రకృతి రాసిన ఒక
గోల్డెన్ సింటాక్స్!
అబ్బుర పడిన మనిషికి
అర్థం అవడానికి
ఎన్నేళ్ళో తెలుసా?

ఒత్తిళ్లు లేని
పొత్తిళ్ళలోని పాపాయి
నవ్వుకు పువ్వే కద ప్రతీక!
ప్రియురాలి సిగలోని
గులాబీ సందేశానికి
పువ్వే కదా ఆలంబన!


రక్షక పత్రాల తపన లోన వుంటే
పరాగ రేణువుల స్వేచ్ఛా
విహారంలా
ప్రపంచ శాంతి బీజాల వ్యాప్తికి
ప్రజాస్వామ్య స్ఫూర్తికి
సంకేతం అవదా?

అధునాతన, సనాతన
సంస్కృతీ దర్పణం మీద
పూవొక రమ్య చిత్తరువు!
కాలాలు ఋతువులు
అడగకనే మనిషికి
బహుమతిగా ఇచ్చే
దివ్యమైన అత్తరువు!

పూబాలను ఎప్పడైనా
అభినందించావా!
సున్నితంగా దాన్ని
పలకరించావా
నీ మోములో
విజయ దరహాస
చంద్రికలు గుమ్మరిస్తాయి
చూడు!

బారసాలనాడు
ఆనంద భాష్పం
తుది వీడ్కోలు నాడు
పుష్పగుచ్ఛం !
రెండు పూవులమధ్య
జీవితమెంత వైరుధ్యం?

నరుడా నూరు పుష్పాలు
వికసించనీ !
పూవై నీవు
నడిచే దారంటా
పూల పరిమళ
సొబగులు
ఎల్లెడలా వ్యాపించనీ!



- కేఎస్ అనంతాచార్య
కరీంనగర్
9441195765

# సమస్త జీవకోటికి జలమే జీవనాధారం

## భూగర్భ జలాల పెంపుకోసం అందరూ కృషి చేయాలి

## జలమండలి జీఎం బలరామరాజు



**విశ్వంభర, ఎల్బీనగర్:** జల సంరక్షణ అవగాహన కార్యక్రమాలలో భాగంగా జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ , గాంధీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డివిజన్ 10 సాహెబ్ నగర్ కార్యాలయంలో ప్రచార రథాన్ని ప్రారంభించడం జరిగింది. జలమండలి సూచనలతో ఎన్జీవోస్ రూపొందించిన ప్రచార రథాన్ని డివిజన్ 10 కార్యాలయంలో జనరల్ మేనేజర్ బలరామరాజు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ బ్రోచర్ని గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. జలమండలి జీఎం బలరామరాజు మాట్లాడుతూ జల సంరక్షణ కోసం ప్రతి ఇంటా ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరిగా చేసుకోవాలన్నారు ఉన్న ఇంకుడు గుంతలను సీజన్ వారిగా శుభ్రం చేసుకోవాలన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం బాధ్యతగా సహకరించాలన్నారు. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో కే సుభాష్ చంద్ర, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ పి కృష్ణాది శేషు, డిజిఎంలు రవీంద్రనాథ్ వర్మ, సన్యాసిరావు, మేనేజర్లు సురేష్, రజిత, స్రవంతి, రమ్య, భారతి, ప్రవీణ్, షకీర్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు టి.శివకృష్ణ, ఎన్ హరీష్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, సాకేత్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారి సేవలో పాల్గొన్న ఉప్పల



**విశ్వంభర, ఎల్బీనగర్:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాగోల్ లోని మమత నగర్ లో జరిగిన అమ్మ వారి మండపం లో పాల్గొన్న టి పిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి పూజల్లో పాల్గొంటారు అని ఆయన అన్నారు. ఆ మాత అనుగ్రహముతో అందరూ సంతోషంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాం క్షించారు. దేవి అమ్మవారి సేవలో ప్రతీ ఒక్కరూ నిమగ్నం కావాలని ఆయన అన్నారు. నాగేం దర్ గౌడ్, ప్రవీణ్ గుప్త, రాము, రాజు దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



**విశ్వంభర, బడంగ్పేట్:** మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్ కాలనీ లోని శివాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవి కుమార్, కౌన్సిలర్ యాదగిరి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్ గౌడ్, కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# విజయ దుర్గా ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** సరూర్ నగర్ డివిజన్ పంజాల అనిల్ కుమార్ కాలనీలో నెలకొని ఉన్న విజయ దుర్గా దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవం గా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలొ భాగంగా సోమవారం అమ్మవారిని చండి దేవి రూపంలో అలంకరించి అభిషేకం అర్చన వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ధర్మ కర్తలు ఇంటూరి విద్యా అంకి రెడ్డి, చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంపటి అశోక్ బాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సాయి ప్రశాంత్ని ఇండ్లూరు బిఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డమీది గురువయ్య,మామిడి శ్రీనివాస్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండాలి అని అన్నారు. విశ్వంభర, తిప్పర్తి




# కార్పోరేట్ సెలూన్స్పై చర్యలు తీసుకోవాలి: చెన్నారం మల్లేష్



**విశ్వంభర, ఎల్బీనగర్:** క్షౌరవృత్తిపై దుష్ప్రచారం చేస్తున్న కార్పోరేట్ సెలూన్స్ పై చర్యలు తీసుకోవాలి అని క్షౌర వృత్తిదారు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్ అన్నారు. సోమవారం చైతన్యపురి డివిజన్లో నాయి బ్రాహ్మణుల క్షౌర వృత్తి రేట్లపై జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లేష్ హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పెద్ద పెద్ద పట్టణాలలో కార్పొరేట్ సెలూన్స్ ప్రవేశించి అక్కడ 30,40 సంవత్సరాల నుండి పని చేస్తున్న మాషాపుల రేట్ల ధర తగ్గించి క్షవరం చేసి మా వృత్తిని దెబ్బతీస్తున్నారు. మా కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారు. కస్టమర్లకు మేము మాలిష్ చేస్తే పెరాల్సిస్ వస్తుందని అబద్ధాలు చెప్పి మా మాపై మా క్షౌరవృత్తిపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ కార్పోరేట్ సెలూన్స్ పై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మా వృత్తిదారులను ఆదుకోవాలి క్షౌర వృత్తికి రక్షణ కల్పించాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు .గిరాకి రాక చాలా ఇబ్బందులు పడుతున్నాము మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గత ప్రభుత్వం మా నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు 250 యూనిట్ల సబ్సిడీ విద్యుత్తు అమలు చేసినది . అమలు చేస్తూ గత ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కరెంటు బకాయిలు చెల్లిస్తాము అని చెప్పింది కానీ ఇంతవరకు కరెంటు బిల్లు బకాయి చెల్లించలేదు ప్రతినెల కరెంటు బిల్లు పెరుగుతూనే ఉన్నది ఈ బిల్లు బకాయిలను త్వరగా చెల్లించాలి ఈ సమావేశానికి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గోల్కొండ అశోక్ రాష్ట్ర నాయకులు నెలకంటి చంద్రయ్య, దయానంద్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దేవరకొండ, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలు

## నూతన అధ్యక్షునిగా భూపతి సారయ్య ఎన్నిక



**విశ్వంభర, మేడ్చల్:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ గౌతమ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు జరిగింది .ఈ కమిటీకి ముఖ్య అతిథులుగా 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి, 12వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ హాజరై నూతన కమిటీని ఏర్పరిచారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా బొక్కి దుర్గయ్య,అధ్యక్షులు భూపతి సారయ్య, ముఖ్య సలహాదారులు ఎండి.గఫర్, ఉపాధ్యక్షులు ఉపేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి ఈ. ముత్యాలు, ఉప కార్యదర్శి పి. మహేందర్,బిక్షపతి, కోశాధికారి వి.వెంకటేష్,సలహాదారులు పెద్ద ముత్యాలు, సర్దార్ లను కార్పోరేటర్ల మరియు కాలనీవాసుల ఒప్పందం మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు భూపతి సారయ్య మాట్లాడుతూ గౌతమ్ నగర్ కాలనీ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తామని, ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ సభ్యులతో,కాలనీవాసులతో చర్చించి ముందుకు సాగుతామని,గౌతమ్ నగర్ కాలనీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని తెలియజేశారు. ఈ కమిటీ ఎన్నికలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు గోపురాములు,గౌతమ్ నగర్ కాలనీవాసులు, మహిళలు, పాత కమిటీ మెంబర్లు, రెండు డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొని ప్రశాంత వాతావరణంలో కమిటీని ఏర్పాటు చేశారు.

# పెండింగ్లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ లోన్లు మంజూరు చేయాలి

## సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్



**విశ్వంభర, చివ్వేంల:** పెండింగ్లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ లోన్లు మంజూరు చేయాలని సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనులకు కేటాయించిన 2020-21 కార్పొరేషన్ లోన్ లను తక్షణమే విడుదల చేసి లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని సేవలల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ని కలిసి దరఖాస్తు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గిరిజనులకు కేటాయించిన బడ్జెట్ విడుదల చేసి సకాలంలో లబ్ధిదారులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్ నాయక్, శ్రావణ్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు నాగటి లింగయ్య



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలోని చెరువు క్రిందికి వెళ్లే రోడ్డు సుమారు 23 లక్షలతో పనులు ప్రారంభం అయ్యాక, కాంట్రాక్టర్ నాలుగు కల్వర్టులు వేసి, తన బిల్లు రాలేదని చేతులు దులుపుకున్నాడు. ఈ అంశాన్ని అధికారుల నుండి కాంట్రాక్టర్ దృష్టికి ఎన్ని సార్లు తీసుకువచ్చినా కానీ, తనకు బిల్లులు రాలేదని, తాను ఇంక పని చేయలేనని, ఆ రోడ్డు ఇబ్బందులు రైతుల కష్టాలు కూడా పట్టించుకోలేదు. సాటి రైతు బాధలు చూసిన సాటి మనిషి, మానవసేవే మాధవసేవ అన్నట్టుగా, నీర్నెముల వాసి నాగటి లింగయ్య మనస్ఫూర్తిగా ఆ రెండు గండ్లను తన స్వంత శ్రమతో మట్టి మోసి పూడ్చారు. రైతులు, ప్రజలు అతని సేవకు అభినందనలు తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర , మహబూబాబాద్ :** ప్రజలు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో జిల్లా స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం. డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన మొత్తం (74)దరఖా స్తులను అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు.

# శ్రీ ప్రసన్న మహాకాళి ఆలయంలో పూజలు

**విశ్వంభర, కొత్తపేట:** శ్రీ ప్రసన్న మహాకాళి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు సాయంత్రం శ్రీ దుర్గాసూక్త పూరిత శ్రీచక్ర అభిషేకం, సామూహిక కుంకుమార్చనలు తదుపరి పంచ హారతులు, మంత్రపుష్పం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు కొంగు బంగారమైన కొత్తపేట్ శ్రీ ప్రసన్న మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులు.

# క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**విశ్వంభర,ఆమనగల్లు:** ఆమనగల్లు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రీమియర్ లీగ్ అయ్యప్పకొండ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఆమనగల్లు సబ్ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఎక్సైజ్ సీఐ భాద్యనాథ్ చౌహాన్, సామాజిక సేవకులు పాపిశెట్టి రాము, జ్యోతి ప్రజ్వలన చేసి క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీం ప్రాంఛైజీ ఓనర్స్,జట్ల ఆటగాళ్లు, ఆర్గనైజేషన్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిల్లు యాదవ్, శివ సూర్య, కొమ్ము ప్రసాద్, సైదులు, గణేష్, నరేష్, అశోక్, గోపి , నాయకులు కృష్ణ నాయక్, ఒగ్గు మహేష్, దేవేందర్, భాస్కర్, మల్లేష్, రాజు క్రీడాకారులు పాల్గొన్నారు

# చేగూర్ దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు

**విశ్వంభర, షాద్నగర్:** ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. సోమవారం నందిగామ మండలం లోని చేగూర్ గ్రామంలో మంకాల యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపానికి ముఖ్య అతిథులుగా కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈటా గణేష్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ అశోక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ హాజరై అమ్మవారి మండపం లో ప్రత్యేక పూజలు చేశారు.

# ఎంపీడీవో, మహిళా భవన్ కార్యాలయాలను ప్రారంభించాలి



**విశ్వంభర,కడ్తాల్:** మండల కేంద్రంలోని నూతన తహసిల్దార్ కార్యాలయ ప్రారంభానికి విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్వాగతిస్తున్నామని మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మినరల్ ఫండ్ నుండి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో జిల్లా పరిషత్ సభ్యులుగా దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఒక కోటి 18 లక్షల రూపాయలతో తాసిల్దార్ కార్యాలయానికి కి భూమి పూజ చేసి, తదనంతరం కార్యాలయ పనులు పూర్తి చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సహకారంతో 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, దానితోపాటు కడ్తాల్ మండల కేంద్రంలో మహిళా భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయాన్ని మరో కోటి రూపాయలు కేటాయించి, మహిళా భవనానికి 30 లక్షల రూపాయలు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో లోపే వాటిని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, డైరెక్టర్ సేవ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు కీలకం



**విశ్వంభర. మహేశ్వరం:** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ప్రజల నుండి సభ్యత్వాలను సేకరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సభ్యత్వ నమోదు చాలా కీలకమని ప్రజలు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని, కావున అన్ని వర్గాల నుండి సభ్యత్వాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఓపెన్ కేటగిరి విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ మంజూరు చేయాలి: పల్నాటి నరేష్



**విశ్వంభర, మహేశ్వరం:** మండల లోని చాలామందికి అర్హత లేనప్పటికి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఇస్తున్న వైనంపై మహేశ్వరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు బీసీ ఎస్సీ ఎస్టీ. ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి నరేష్ నేత. ఇటీవల విడుదలైన డిఎస్సీ ఫలితాల్లో ర్యాంక్ పొందిన ఈడబ్ల్యూఎస్ ఎక్స్ కేటగిరి విద్యార్థులు కొంతమంది, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత లేనప్పటికి సర్టిఫికెట్ పొందుతు న్నారు, ఈ సర్టిఫికెట్ పొందే విద్యార్థులు కుటుంబంలో ప్రభుత్వం ఉద్యోగం ఉండకూడదు, సం వత్సరం ఆదాయం 8 లక్షలు మించకూడదు, 5 ఎకరాలు వ్యవసాయ భూమి మించకూడదు, కాని ఇవి ఏమి పట్టించు కోకుండానే ఇష్టం వచ్చినట్టు సర్టిఫికెట్ లు మహేశ్వరం రెవిన్యూ అధికారులు మంజూరు చేస్తున్నారు, ఇప్పటివరకు ఇచ్చినటువంటి సర్టిఫికెట్ లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అర్హతలేని వాటిని రద్దు చేయాలని డిమాండు చేస్తు, నిజమైన ఓపెన్ కేటగిరీ పేదవిద్యార్థులకు ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్ లు మంజూరు చేయాలనీ కోరారు.

## అన్నదానం మహాదానం

### మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



**విశ్వంభర, షాద్‌నగర్:** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయం ఆవరణలో దేవి నవ రాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన అన్న దానం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలోకెల్ల అన్నదానం మహాదాన మని అన్నారు. నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

## పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, మిర్యాలగూడ:** మండల కేంద్రం లోని లక్ష్మీపురం గ్రామంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ నూత నంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాల యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్యాలయం అనేది గ్రామాల్లో దేవాలయం లాంటిదని, గ్రామ ప్రజలు ఎటువంటి సమస్య వచ్చిన మొదట సంప్రదించేది గ్రామ పంచాయితీ కార్యాలయం మాత్రమే అని అన్నారు. కావున నాయకులు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ లక్ష్మి పురం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారికి సహకరించాలని అన్నారు.

## రైతు బిడ్డకు ఎంబీబీఎస్ సీటు



**విశ్వంభర, మాడుగుల:** మాడుగుల మండలం చంద్రయన్ పల్లి గ్రామా నికి చెందిన కసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ఎంబిబిఎస్‌లో సీటు సంపాదించి తల్లి దండ్రులకు గ్రామానికి పేరు తీసుకువచ్చాడు. పొలం పనులు చేస్తూ కష్టపడి కొండారెడ్డి తన కుమారుడిని ఇంటర్ దాకా చదివించాడు డాక్టర్ సీటు కోసం పరీక్షలు రాయగా కౌన్సిలింగ్ లో కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించాడు. గ్రామస్తులు,మండల నాయకు లు వినయ్‌కుమార్ రెడ్డిని అభినందించారు.

## అన్నపూర్ణా దేవి అలంకారలో అమ్మవారు



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** గడికోటలో అన్నపూర్ణ దేవి అవతారంలో సోమవారం భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మ వారిని ప్రముఖులు, ప్రజలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని మండ ల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవ సమితి బాధ్యులు సీతారామారావు, రవివర్మ, సర్వేశ్వర్, లక్ష్మణ్, మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు.

## నూతన బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర,పెద్ద శంకరంపేట:** నియోజకవర్గ పరిధిలోని కంగ్టి మండల తడ్కల్ గ్రామ కేంద్రంలో బైక్ షోరూంను ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ప్రారంభించారు. మహదేవ్ పాటిల్ నూతనంగా ఏర్పాటు చేసిన మహావీర్ మోటార్స్ సేల్స్ అండ్ సర్వీస్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పండరినాథ్ పాటిల్, మాజీ ఎంపీపీ, మనోహర్, కాలే రాజు, జైరాజ్, నాగనాథ్ పాటిల్,అంజన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడారు. ఎన్నికల ముందు కాళేశ్వరం కూలిపోయిందంటూ దుష్ప్రచారం చేసి మోసపూరి మాటలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి నేడు గంధమల్ల రిజర్వాయర్ కు మా నాయకుడు నీళు తెచ్చారని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. కాళేశ్వరం కూలిపోయింది, లక్ష కోట్ల అవినీతి జరిగిందని నోటికొచ్చిన అబద్దాలు ప్రచారం చేసిన మీరు నేడు అదే విధానాన్ని అనుసరించడం హేయమైన చర్య అన్నారు. కాళేశ్వరం కూలిపోయిందన్నారు ఇప్పుడు అదే కాళేశ్వరం నీరు కొండపోచమ్మకి, అక్కడి నుండి గంధమల్లకు వస్తున్నాయని అన్నారు. ఈ విషయాలేవీ రైతులకు చెప్పకుండా మీ వక్ర బుద్ధిని మరోసారి చూపిస్తున్నారు నిలదీశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నిజాలు చెప్పండి కేవలం కేసీఆర్ కాళేశ్వరం నిర్మించడం వల్లనే గంధమల్లకు నీరు వచ్చాయన్న విషయం చెప్పకపోవడం శోచనీయమని, నిజం దాస్తే దగాదని, గంధ మల్ల, కొండపోచమ్మ రిజర్వాయర్లకు నీరు కాళేశ్వరం నుండి వస్తుందని చెప్పలేకపోవడం మీ కుట్రలత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికే 6 గ్యారెంటీలు అటకెక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిండా మోసం చేసిన మరో మోసపూరిత కుట్రతో ప్రజల ను మోసం చేస్తామంటే సహించేది లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన స్వంత డబ్బులతో మిగిలిన బునాధి గాని పనులను 90 శాతం పూర్తి చేసిందని తెలిపారు. ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ నిజాలు మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఎందుకంత ఉలిక్కి పడుతున్నారని ప్రశ్నించారు. ఆయన వల్ల నాయకులుగా చెలామణి అవుతున్న ఇప్పటి కొందరు కాంగ్రెస్ నాయకులు ఆయనను విమర్శించే స్థాయి మీది కాదని అన్నారు. అబద్దాల పునాదుల పైన రాక్షస పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్న కాంగ్రెస్ దుష్ట పాలనను అంతం చేస్తూ మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని జ్యోష్యం చెప్పారు. గంధమల్ల ద్వారా ఏ విధంగా అయినైతే నీరు ఆలేరు వాగులోకి వదిలారో అదేవిధంగా బస్వాపూర్ ద్వారా రాయిగిర్ చెరువు నింపి బిక్కెరు వాగులోకి నీరు వదలాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పంజల వెంకటేష్, మామిడి శ్రీనివాస్ రెడ్డి, చుంచు నాగరాజు, కోరే వెంకన్న, నాతి స్వామి గౌడ్, నాతి రాజు, మల్లెల పర్వతాలు, పాశం ప్రభాకర్, సోలిపురం రామ్ రెడ్డి, మజ్జిగ రాంబాబు, నాగుల యాదగిరి, గజ్జెల్లి మహేష్, పాల్గొన్నారు.

## ఉదయ్ చందర్ కుటుంబాన్ని పరామర్శించిన సీతక్క



విశ్వంభర, మహబూబాబాద్: టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ చిత్రపటానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పూలమాల వేసి నివాళులు అర్పించారు. గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్కల ఉదయ్ చందర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసారు. నాకు అత్యంత ఆప్తులు సోదరసమానులు గత 20 సంవత్సరాల నుండి నేను మహబూబాబాద్ ఎప్పుడూ వచ్చిన అన్ని కార్యక్రమమలో సహాయ సహకా రాలు అందించినా చుక్కల ఉదయ్ అన్న చనిపోవడం నేను జీర్ణించుకోలేక పోతున్నానని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని మంత్రి సీతక్క అన్నారుఈ కార్యక్రమంలో డా,, భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టి అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి



**విశ్వంభర, జయశంకర్ భూపాలపల్లి:** మహాదేవపూర్ మండలం పుసుకుపల్లి గ్రామంలో సోమవారం ఉదయం సమయాన కాళేశ్వరం ఎస్ఐ సిహెచ్ చక్రపాణి, మహాదేవపూర్ ఎస్సై కె పవన్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పుసుకుపల్లి గ్రామంలో ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. నెంబరు ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాని కూడలి వద్ద గ్రామస్తులతో సమావేశమయ్యారు. కాళేశ్వరం ఎస్సై సిహెచ్ చక్రపాణి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు, పనులకు చోటు ఇవ్వద్దని, నిషేధిత గుడుంబా ఎవరు అమ్మోద్దని, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తెలిపారు. గోదావరి తీరా గ్రామాలు కావున ఎవరైనా అనుమానాస్పదమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## నిల్వ ఉంచిన బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**విశ్వంభర, చివ్వేంల :** నిల్వ ఉంచిన బియ్యా న్ని పట్టుకొని పోలీసులు స్వాధీనం చేసుకు న్న సంఘటన మండల పరిధిలోని దురా జుపల్లి సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దురాజుపల్లి సమీపంలోని రేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ దాబాలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్టు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చివ్వెంల మండ లంలోని కోటి నాయక్ తండకు చెందిన శేషులాల్ నిల్వఉంచిన బియ్యం పిడిఎస్ బియ్యం అని ఆరోపణలు రావటంతో నిర్ధారించుట గాను సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని బియ్యాన్ని పరిశీలించారు. వీరితోపాటు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సైతం పిడిఎస్ బియ్యం కావని ప్రాథమిక విచారణలో తెలిపారు. కాగా పిడిఎస్ బియ్యమా కావా అని నిర్ధారించేందుకు గాను పట్టుబడిన బియ్యాన్ని శాంపిల్ హైదరాబాద్‌కు పంపినట్టు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## రైతులకు రుణమాఫీ ప్రక్రియపై డెస్కులు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**విశ్వంభర, భూపాలపల్లి:** రైతులకు, సలహా లు సూచనలు అందజేసేందుకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, అలాగే భూపాలపల్లి, మహాదేవపూర్ కార్యాలయాల ల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యా లయంలో ప్రజావాణి రుణమాఫీ ప్రక్రియపై రైతుల నుండి దరఖాస్తులు వస్తున్నాయని అందువల్ల వారి సమస్యలు నివృత్తి చేసేం దుకు కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయ అధి కారి కార్యాలయంలోను అలాగే భూపాలప ల్లి, మహదేవ పూర్ మండలాల్లోని సహా య వ్యవసాయ అధికారుల కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.

## పేదింటి సరస్వతి పుత్రికను ఆదుకోవాలి

### నీట్‌లో మెరిసి ఎంబీబీఎస్ సీటు సాధించిన నిఖిల



**విశ్వంభర, భూపాలపల్లి:** ఈ పేదింటి విద్యా కుసు మాన్ని దాతలు ముందుకు వచ్చి ఆదుకోని చేయూత నివ్వాలని ఎంబీబీఎస్ సీటు సాధిం చిన సరిగొమ్ముల నిఖిల తల్లిదండ్రుల విజ్ఞప్తి చేశారు. నీట్‌లో మెరిసి ఎంబీబీఎస్ సీటు సాధించిన సరిగొమ్ముల నిఖిల తల్లిదండ్రులను జర్న లిస్టులు ఘనంగా సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన సరిగొమ్ముల శోభారాణి-బాబు దంపతులకు జన్మించిన నిఖిల చిన్నప్పటి నుంచే చదువులో రాణించేది. బహుజన కుటుంబంలో జన్మించిన నిఖిల తల్లిదండ్రులు వ్యవసా య కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవారు. వారి కుమార్తె చదువులో రాణిస్తుండడంతో ఎలాగైనా ఉన్నత చదువులు చదివించాలనే పట్టుదలతో తల్లిదండ్రు లిద్దరూ ఎండనక, వాననక కూలీ పనులు చేసుకుంటూ నిఖిలను చదివించారు. ఈ క్రమంలో నిఖిల 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు సీఎస్ఐ మొగుళ్ళపల్లిలో, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చిట్యాలలో, ఇంట ర్మీడియట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల హసన్ పర్తిలో, ఆ తర్వాత నీట్ పరీక్ష రాసి ఆల్ ఇండియాలో 2లక్షల 20వేల 544వ ర్యాంక్ సాధించి వనపర్తిలో ఎంబీబీఎస్ సీటు పొంది. పుట్టిన ఊరికి, కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చింది. కాగా ఈ సరస్వతీ పుత్రికకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు, టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ సంఘం విజ్ఞప్తి చేశారు. 9704970626 ఫోన్ నెంబర్ కు ఫోన్ పే చేసి తమవంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు.

## రోడ్డు వెంట కంప చెట్లు తొలగింపు



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట-అమ్మనబోలు ప్రధాన రహదారి పై ప్రమాదాలు జరుగకుండా రోడ్డు వెంట ఉన్న కంప చెట్లను తొలగించారు. ప్రమాదాలను అరికట్టడంలో ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని సీపీఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, దుబ్బాక సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ అన్నారు. అదే విధంగా దుబ్బాక-రామన్నపేట మధ్య సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను తొలగించి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధాన రహదారి వెంట ఇరువైపులా కంపచెట్ల మూలంగా రోడ్డు సరిగా కనబడక ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా గ్రామ శాఖ కార్యకర్తలతో శ్రమదానం నిర్వహించామన్నారు. రామన్నపేట నుండి అమ్మనబోలు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన కంప చెట్లను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం దుబ్బాక గ్రామ శాఖ నాయకులు గట్టు నరసింహ, గుండాల సుందర్, కంబాలపల్లి మత్స్యగిరి, గట్టు సుందర్, పుట్టల ఉదయ్, కంబాలపల్లి శ్రీశైలం పాల్గొన్నారు.

## ప్రజావాణికి 155 ఫిర్యాదులు



**విశ్వంభర, వికారాబాద్:** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, గార్లతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (115) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవికి ఎంపీడీవో ప్రత్యేక పూజలు



**విశ్వంభర, ఆమనగల్లు:** శ్రీ భక్త మార్కండేయ దేవాలయం మార్కండేయ కొండపైన వెలిసిన టువంటి మార్కండేయ దేవాలయంలోని రాజరాజేశ్వరి దేవి నవరాత్రులు ఐదవ రోజు అమ్మవారు శ్రీ మహాచండీ దేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. సోమవారం జరిగిన పూజ కార్యక్రమంలో స్థానిక కుసుమమాధురి సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి మహిళా సంఘం, దేవాలయ కమిటీ మహిళా సభ్యులు, ఎంపీడీవో మాధురికి సన్మానం చేశారు. అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, యాదగిరి, గాజుల శ్రీను, అప్పం శీను, ఎంగలి రమేష్, రవి, చెరకు రవి, మహిళా సభ్యులు అలివేలు, శ్రీలత, ఎంగలి రమ్యశ్రీ, లీలావతి, పెంటమ్మ, సుజాత, స్వాతి,సువర్ణ,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** భారత రాజ్యాంగ నిర్మాత, సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మండల శాఖాపూర్ గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే చేతుల మీదు గా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రముఖ భారతీ య న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త ,ఇతను అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశాడని, అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు. సామాజిక రాజ కీయ హక్కుల భారతదేశ రాజ్యాంగం వ్యవస్థాపన కోసం కృషిచేసిన నాయకుడు ఎమ్మెల్యే అన్నారు.

## మౌలిక వసతులను పూర్తి చేయాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**విశ్వంభర, కల్వకుర్తి:** లబ్ధిదారులకు అందించే విధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కావలసిన మౌలిక వసతులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్ట ణంలో పూర్తి అయిన 240 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెండు పడకల గదులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్ల పరిసరాలను పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.

# రాష్ట్రాన్ని లూటీ చేసిన బీఆర్ఎస్

### పార్టీ ఫండ్ కింద రూ.1500 కోట్లు దాచుకుంది

### మంత్రి కొండా సురేఖ ఆరోపణ



**విశ్వంభర, అచ్చంపేట:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని కేసీఆర్?ను నమ్మి ప్రజలు రెండు సార్లు అధికారంలోకి తెస్తే ధనిక రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టారని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రిగా మొట్టమొదటిసారి అచ్చంపేట నియోజకవర్గానికి కొండ సురేఖ రావడంతో మంత్రికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ ఫండ్ కింద రూ.1,500 కోట్లు దాచుకుంది అనంతరం శ్రీఉమామహేశ్వర దేవాల యం ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను లూటీ చేసి, పార్టీ ఫండ్ కింద రూ.1,500 కోట్లు దాచుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దైవ కార్యక్రమంలో పాల్గొనడం అందరికీ అవకాశం రాదని, కొందరికి మాత్రమే వస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాలకమండలి ఛైర్మన్, సభ్యులు దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆక్రమణలకు ఆస్కారం లేకుండా యాప్

### సిద్ధం చేస్తున్నట్లు తెలిపిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

### ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, ప్రజావసరాలకు నిర్దేశించిన స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా నిరంతరం నిఘా పెట్టేందుకు హైడ్రా చర్యలు తీసు కుంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగనాథ్ పేర్కొన్నారు. ఆక్రమణలకు ఆస్కారం లేకుండా క్షణాల్లో సమాచారం వచ్చేలా ప్రత్యేక యాప్?ను తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ యాప్ ద్వారా ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తున్నామని, క్షేత్ర స్థాయిలో అధికారుల పరిశీలన, చర్యల నమోదు తదితర వివరాలను యాప్‌లో నమోదు చేయవచ్చని రంగనాథ్ తెలిపారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తించేందుకు నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. ఓఆర్ఆర్ పరిధిలో ఎన్ని చెరువులున్నాయి, ఎంత మేర ఆక్రమణలకు గురయ్యాయో లెక్కలు తేల్చాలంటూ అధికారులకు సూచించారు. ఆయా చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు శాస్త్రీయ పద్ధతులు అనుసరించే అంశాలపై సమీక్షించారు. అలాగే గతంలో నిర్ధారించిన ఎఫ్‌టీఎల్ సరిగా లేని పక్షంలో వాటిని సవరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని రంగనాథ్ అధికారులను ఆదేశించారు.ఓఆర్ఆర్ పరిధిలో చెరువుల ఆక్రమణలు : 45 ఏళ్ల డేటా ఆధారంగా చెరువుల ఎఫ్‌టీఎల్, మాగ్జిమమ్ వాటర్ స్ప్రెడ్ ఏరియా గుర్తించాలని, ఇందుకు ఎన్ఆర్ఎస్ఏ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేష న్ సెంటర్, ఇరిగేషన్ విభాగాల డేటాతో సరిపోల్చాలని నిర్ణయించారు. అలాగే విలేజ్ మ్యాప్స్, భూ వినియోగం సర్వేనంబర్లతో సహా సమచారం ఇచ్చే కాడాస్ట్రల్ మ్యాప్స్, 45 ఏళ్లలో పూర్తి స్థాయిల చెరువు నీరు విస్తరించిన తీరుపై సమాచారం సేకరించాలని రంగనాథ్ అదికారులకు సూచించారు. తొలుత హిమా యత్ సాగర్‌తో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు గుర్తింపు ప్రారంభించి అదే విధానాన్ని అన్ని చెరువుల విషయంలో పాటించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల ఆక్రమణ లపై 2018లో కాగ్ ఇచ్చిన నివేదిక పరిశీలించిన అధికారులు ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చెరువులను గుర్తించేందుకు కసరత్తు చేయాలని వివరించారు. అలాగే చెరువుల పరిరక్షణపై ఇతర రాష్ట్రాల్లో అనుస రిస్తున్న విధానాలపైనా కూడా సమీక్షా సమావే శంలో చర్చించారు. ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడమే కాదు వాటికి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా హైడ్రా పనిచేస్తుందన్నారు. ఆక్రమణలు తొల గించిన చెరువుల్లో వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగించే పనులను ప్రారంభించాలని అధి కారులకు సూచించారు. మొదటి దశలో సున్నం చెరువు, అప్పాచెరువు, ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్లచెరువుతో పనులు ప్రారంభించాలని, వాటికి పూర్వవైభవం తీసుకొచ్చేలా చూడాలని నిర్ణయించారు.

## క్రీడాకారులు మెరుగైన ప్రతిభను కనబరచాలి

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : శ్రీరాములు అందెల



**విశ్వంభర. మహేశ్వరం:** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ 2024 చంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం అని ఈరోజు ఓడిపోయిన వారు రేపు మరింత బలంగా కోలుకోని విజేతలుగా నిలవాలని కోరారు. అలాగే తెలంగాణ క్రీడాకారులు జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభను కనబరిచాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారిని శ్రీరాములు మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శివ కుమార్, స్థానిక కౌన్సిలర్లు రాజమౌని రాజు, జపాల సుధాకర్, బరిగల రాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు



**విశ్వంభర, షాద్‌నగర్:** మున్సిపాలిటీలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గ భవాని మాత, సోమవారం ఆర్టీసీ కాలనీ హనుమాన్ ప్రాంగణంలో వెలసిన అమ్మవారి అవతారం లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఇందులో భాగంగా మన షాద్ నగర్ ఆర్టీసీ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఆర్టీసీ కాలనీ పుర ప్రముఖులు శ్రీనివాస కాలనీ, శరణభసభ కాలనీ ఎన్జీవోస్ కాలనీ భక్త జనులందరికి ఇదే మన ఆహ్వానం అమ్మవారి పూజ ఐదవ రోజు సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు ప్రారంభించబడుతుందని అన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం పల్లెర్ల, కూరెళ్ల, పుల్లాయగూడెం గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. నరేంద్ర మోడీ చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వివిధ గ్రామాల ప్రజలతో సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. బీజేపీ చేసే సంక్షేమ పథకాలు చూసి గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ఆన్లైన్ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్న ప్రజలకు అభినందనలు తెలిపారు. మండలపార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలి ఇంద్రారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్, మహిళా మోర్చా జిల్లా నాయకులు గుర్రం చైతన్య, భూతు అధ్యక్షులు లోడి వెంకటయ్య, లోడి రవితేజ, అంజయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ నాయకులు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో దుర్గామాతకు బీజేపీ మండల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మెడిసాగర్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, లోడి రవితేజ, పాల్గొన్నారు.

## 18న ఎస్‌వీకేలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు

### రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 18న కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు సరుగనున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి చేసుకున్న సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కల్లు గీత కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జయరాములు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి అయితున్న కల్లు గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు రాలేదని ప్రభుత్వాలు మారిన గీతన్నల తలరాతలు మార్తలేవని ప్రభుత్వాలు కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకపోవడం, కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి వృత్తి రక్షణ కోసం గీత కార్మికుల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. గీత కార్మికులందరికీ మోటర్ బైక్ లు ఇవ్వాలని, సహజ మరణం పొందిన గీత కార్మికులకు ఎక్స్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని, ప్రతి గీత కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని, ఎక్స్రేషియా పదిలక్షలకు పెంచాలని, 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, బత్తిని బిక్షం, దూపటి వెంకటేష్ పాల్గొన్నారు.

## తహసిల్దార్ నూతన భవనాన్ని ప్రారంభించిన పొంగులేటి



**విశ్వంభర, కడ్తాల్:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కల్లుగీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజేశారు. అమంగల్, కడ్తాల్, మాడుగుల, తలగొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధి దారులకు చెక్కులు పంపిణీ చేశారు. కల్వకుర్తి పట్టణంలో సీసీ రోడ్లు ప్రారంభించి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పలుఅభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మార్వో ముంతాజ్ బేగం, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బిచ్య నాయక్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు



**విశ్వంభర, హైద్రాబాద్:** మున్నూరు కాపు మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో కాచిగూడ మున్నూరు కాపు భవనంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ వేడుకలకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఆడి పాడారు. ముఖ్య అతిధులుగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కార్పొరేటర్ కొంత దీపిక పాల్గొన్నారు. మున్నూరు కాపు మహా సభ మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రీతి, ప్రధాన కార్యదర్శి సునీత, ట్రెజరర్ అనిత, కల్పన, మహాసభ సభ్యులు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, శెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో చేపట్టిన మహిళలు బతుకమ్మలతో పాల్గొన్నారు. చిన్నారులు నృత్యలతో అలరించారు.

## రామన్నపేటను మరో దామరచర్లగా మార్చొద్దు



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో దామరచర్ల మండలంలోని గణేష్ పహడ్ గ్రామంలో ఇటీవల ఆదాని కొనుగోలు చేసిన పెన్నా సిమెంట్ పరిశ్రమను పరిశీలించామని అఖిలపక్షం తెలిపింది. రామన్నపేట మండలంలో ఏర్పాటు చేయబోతున్న అంబుజా సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ, అక్కడి గ్రామాల పరిస్థితి, కాలుష్య స్థితిని అధ్యయన చేశామన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, బీ.ఆర్.ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాట్లాడుతూ దామరచర్లలో ఉన్న పెన్నా సిమెంటు పరిశ్రమ కాలుష్య కారకంగా ఉందన్నారు. చుట్టూ 10కి.మీ మేర పచ్చని చెట్లు దుమ్ము, దూళితో నిండిపోయాయని, పరిసర గ్రామాలైన గణేష్ పహడ్, శూన్య పహడ్, జాన్ పహాడ్ గ్రామాల ప్రజలు వాయు కాలుష్యం మూలంగా అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇళ్లలో ఉండే పరిస్థితి కూడా లేదని ప్రజలు వాపోతున్నారని చెప్పారు. పరిశ్రమ లోపల మొత్తం సిమెంట్ దుమ్ము, దూళితో ఊపిరి పీల్చుకునే పరిస్థితి లేదని అన్నారు. రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటైతే, దామరచర్ల సమీప గ్రామాల ప్రజల దుస్థితే రామన్నపేట పరిసర గ్రామాలకు ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో-కన్వీనర్ రెహాన్, సీపీఐ మండల నాయకులు శివరాత్రి సమ్మయ్య, టీడీపీ మండల నాయకులు ఫజల్, బి.ఎస్.పి నాయకులు గూని రాజు, డి.ఎస్.పి నాయకులు నకిరేకంటి నరేందర్, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు కన్నెబోయిన బలరాం, గోదాసు పృధ్విరాజ్, కూరెళ్ళ నర్సింహచారి, వనం చంద్రశేఖర్, నల్ల వెంకట్ రెడ్డి, జమీర్, గురజాల అంజిరెడ్డి, కందుల హనుమంతు, నాజర్, పున్న వెంకటేశం, రాజు, రచ్చ యాదగిరి పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**విశ్వంభర, మూసాపేట్:** మండలంలోని జానంపేట గ్రామంలో దుర్గామాత నవరా త్రుల ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమ వారం గ్రామానికి చెందిన యెల్ల వారికుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు యెల్ల బాలస్వామి, యెల్ల నారా యణ, యెల్ల శివ కుమార్, యెల్ల రాజు, యెల్ల నర్సింహులు, మాజీ ఎంపీటీసీ ఆంజ నేయులు, చెన్నయ్య, సురేష్, గద్దం వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం వేళ మహిళలు బతుకమ్మలు ఆడుతూ భక్తి గీతాలు పాడారు.





షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట్ మండలం పోలీస్ స్టేషన్ నూతన సీఐగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన బి నరహరి. (విశ్వంభర, షాద్ నగర్)

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మ్యాకల ఎల్లమ్మ, వనపర్తి లచ్చమ్మ కుటుంబాలను పిడిసిల్ల మాజీ ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి పరామర్శించారు. సోమవారం మరణించిన వనపర్తి లచ్చమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మ్యాకల ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారెడ్డి, సుమన్, శ్రీధర్, నాగరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పోటీలలో వాగ్దేవి క్లబ్‌కు బహుమతులు




**విశ్వంభర, కరీంనగర్:** కరీంనగర్ వాసవీ సేవా కేంద్రం ఆదివారం రాత్రి వైశ్య భవన్ లో నిర్వహించిన బతుకమ్మ పోటీలలో వాగ్దేవి క్లబ్ సభ్యులకు బహుమతులు లభించాయి. వాగ్దేవి క్లబ్ జాయింట్ సెక్రెటరీ హరిణికి పోటీలలో తృతీయ బహుమతి లభించింది. ఆమె పేర్చిన తులసమ్మ గద్దె బతుకమ్మకు ఈ బహుమతి లభించింది. అలాగే వాగ్దేవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం.స్వరూపకు కన్సోలేషన్ బహుమతి లభించింది. వాసవీ సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ వీరికి బహుమతులు అందజేశారు వాగ్దేవి క్లబ్ సభ్యులకు బహుమతులు లభించడం పట్ల ఆ క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి ఇద్దరికీ అభినందనలు తెలియజేశారు.

## సఫాయి కార్మికులకు దసరా కానుక

### చీరలు డ్రెస్సులు పంపిణీ చేసిన సంగెం భాస్కర్ గౌడ్

**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామపంచాయతీ సపాయి కార్మికులకు దసరా కానుకగా చీరలు డ్రెస్సులను కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. కరోనా సమయంలో తమ యొక్క ప్రాణాలు లెక్క చేయకుండా గ్రామానికి అనేక సేవలు చేసి గ్రామ ప్రజలను కాపాడిన ఘనత గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకే దక్కుతుంది తెలిపారు. అదేవిధంగా వారి యొక్క సేవలను గుర్తించి సంగెం భాస్కర్ గౌడ్ తరపున సపాయి కార్మికులకు అందరికీ దసరా కానుకగా చీరలు డ్రెస్సులు వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోలిపేట అనంతరెడ్డి, కో-ఆపరేటివ్ డైరెక్టర్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య, చేపంగి జంగయ్య, నందిగామ నరసింహ, జాల కృష్ణ, సిహెచ్ జంగయ్య, జంగిల్ నరసింహ గౌడ్, కట్టెల రాజ్ శేఖర్, ఆవుల మాణిక్యం, ఆవుల నరసింహ, ఎన్ కృష్ణ, సిహెచ్ మల్లేష్, కడిగాళ్ల రాజు, ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు రమేష్, గుడిసె ఆంజనేయులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ంహసిల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



**విశ్వాంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట ప్రభుత్వ తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను ఒక చోట చేర్చి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పాటలు పాడుతూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలు, నృత్యాల అనంతరం బతుకమ్మ కుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు, సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు ఎమ్మార్వో తో కలిసి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, మాజీ ఎంపీటీసీ మల్లికేడి అంబాజీ , మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, నాయకులు డేవిడ్, బి. నర్సింలు, అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిప్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, శ్రీను, పబ్బతి వెంకటయ్య పాల్గొన్నారు.

## చండీ అమ్మవారుగా దుర్గాదేవి



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని మక్తలో దుర్గా భవాని మణికంఠ సేవా సమితి కట్ట అంజనేయులు గురు స్వామి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే దుర్గా భవాని ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం చండీ అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా కట్ట ఆంజనేయులు నివాసంలో యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. దుర్గాభవాని మణికంఠ సేవాసమితి సభ్యులు గురుస్వామి కట్ట ఆంజనేయులు కుటుంబ సభ్యులు పంతులు, శివ నందాచార్యులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటే అబద్ధాల పుట్ట

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ అంటే అబద్ధాల పుట్ట అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంకెల గారడీతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైందన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "రైతుల రుణాలు సగం మాత్రమే మాఫీ అయ్యాయి. రాష్ట్ర రైతులను కాంగ్రెస్ నిట్టనిలువునా ముంచింది. రూ. 31వేల కోట్లు మాఫీ చేశామని గతంలో సీఎం చెప్పారు. ప్రధానికి రాసిన లేఖలో రూ.17 వేల కోట్లే మాఫీ చేసినట్లు ప్రస్తావించారు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**విశ్వంభర,మెట్ పల్లి:** మెట్ పల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహా సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఆర్యవైశ్య మహిళలు మరియు చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. దాండియా నృత్యాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి జగిత్యాల జిల్లా మహా సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, మెట్ పల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు రాంబాబు, ఆర్యవైశ్య సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పట్టణ అధ్యక్షులు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో టీడీపీలో చేరతా

### చంద్రబాబును కలిసిన తీగల కృష్ణారెడ్డి



విశ్వంభర, హైదరాబాద్: త్వరలో టీడీపీలో చేరతానని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబును ఆయన నివాసంలో తీగల కలిశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. చంద్రబాబు, టీడీపీ వల్లే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణలో టీడీపీ అభిమానులు చాలా మంది ఉన్నారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబును మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి కలిశారు. తన మనవరాలి వివాహానికి చంద్రబాబును ఆహ్వానించినట్లు మల్లారెడ్డి తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడేందుకు మల్లారెడ్డి నిరాకరించారు. చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేసిన మల్లారెడ్డి మల్లారెడ్డి మనవరాలు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురి వివాహం నేపథ్యంలో ప్రముఖులను కలిసి మల్లారెడ్డి ఆహ్వాన పత్రిక అందజేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం ఏపీ సీఎం చంద్రబాబునాయుడును కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆదివారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి తన మనవరాలు శ్రేయరెడ్డి వివాహానికి రావాలని ఆహ్వానించారు. మంత్రి పొన్నం ప్రభాకర్?ను సైతం కలిసి మనవరాలి వివాహానికి ఆహ్వానించారు. ఇటీవలే మల్లారెడ్డి మాజీ సీఎం కేసీఆర్?ను కలిసి ఆహ్వానపత్రిక అందించారు. మాజీ మంత్రి హరీశ్ రావు, కేటీఆర్?లనూ కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందించారు

## ఫోటోగ్రఫి, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

### జిల్లా ఎస్పీ రూపేష్



విశ్వంభర, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్‌కు సంబంధించి పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ పోటీలకు విద్యార్థులతో పాటు యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని జిల్లా ఎస్పీ రూపేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3-నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కొరకు ఈనెల 21 లోపు సంగారెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ పెన్ డ్రైవ్ ను, ఫోటోగ్రఫీకి సంభందించి 10%ఇ%8 సైజ్ ఫోటోలను పోలీసు పి.ఆర్.ఒ కు అందజేయాలని తెలిపారు. కాంపీటేటివ్ అంశాలు: రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు ఈవ్టీజింగ్, ర్యాగింగ్ కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం అనగా 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన మూడు ఫోటోలను తమ పూర్తి వివరాలతో పెన్ డ్రైవ్ లో కానీ సి.డి లో కానీ ఈ నెల 21 లోపు ఇవ్వాల్సి వుంటుందన్నారు. ఇతర వివరాల కోసం పీఆర్‌వో సెల్ నెంబర్ 8712539040ను సంప్రదించాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి, అసువులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ పిలుపు నిచ్చారు.

## నర్సరీని సందర్శించిన ఎంపీడీఓ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాబోవు సంవత్సరం (2025-26)లో పెంచవలసిన మొక్కలు ఏర్పాటు చేసే నర్సరీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాకూబ్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మట్లాడుతూ గత సంవత్సరం నర్సరీలో మిగిలిన మొక్కలను మార్పిడి చేసి వచ్చే సంవత్సరం ప్లాంటేషన్ సేజన్లో, గ్రామంలో వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటాలన్నారు. మండలంలోని 24 గ్రామాలలో వచ్చే జూన్ లో నాటడానికి అవసరమయ్యే మొక్కలు గ్రామ ప్రజల ద్వారా తెలుసుకుని, వివిధ రకాల మొక్కలు నాటడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏపీఓ పి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**విశ్వంభర, హనుమకొండ:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ రంగంపేట రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయనతో పాటు నాయిని అమరేందర్ రెడ్డి ఉన్నారు. మొదటగా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు. ఆలయ ఆచారం ప్రకారంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి మాహ అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వర్ రావు, వద్దిరాజు గణేష్, సీనియర్ న్యాయవాది రామ్ ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు గన్నరపు సంగీత్ కుమార్, మాడిశెట్టి రాజ్ కుమార్, గద్దల శివ ప్రసాద్, ఎండీ సమద్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజుని కలిసిన మార్కెట్ కమిటీ సభ్యులు



**విశ్వంభర,హనుమకొండ:** ఇటీవల ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి నియమితులైన చైర్మన్ బీరం సునంద -సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, డైరెక్టర్లు జాడి రాజీవ్ గాంధీ, గౌరు రాజిరెడ్డి, పల్లె దయాకర్ సోమవారం హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. హాసన్పర్తి మండల అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్ రెడ్డి, హాసన్పర్తి మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదర్ డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గుడిపాటి



**విశ్వంభర, పరిగి:** హైదరాబాద్ హయత్ నగర్‌లో సోమవారం నల్లగొండ-రంగారెడ్డి మదర్ డెయిరీ చైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నరసింహులు, రాజ పుల్లారెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే ఊరుకునేది లేదు

### ఎస్ఐలు వెంకటేష్, సత్యనారాయణ రాజు



**విశ్వంభర, వికారాబాద్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే ఊరుకునే ప్రసక్తే లేదని వికారాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేష్, టౌన్ ఎస్సై సత్యనారాయణ రాజు, ఏఎస్ఐ ప్రకాష్ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి రోడ్డులో వికారాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేష్, టౌన్ ఎస్ఐ సత్యనారాయణ రాజు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్కహాల్ సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని, వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని, ఆల్కహాల్ సేవించి వాహ నాలు నడపరాదని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసులు పెడతా మని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మైనర్‌లు వాహ నాలు నడిపితే వారి తల్లిదండ్రుల మీద, వాహనం ఇచ్చిన వారిపైన కేసులు చేయడం జరుగు తుందని, మైనర్లు వాహనాలు నడపకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. టూ వీలర్ పై ఇద్దరే ప్రయాణించాలని, అలాకాకుండా ముగ్గురు ఆపై ప్రయాణిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ వారు చెప్పిన నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని అన్నారు.

## నేడు కోర్టులో నాగార్జున వాంగ్మూలం


### మంత్రి కొండా సురేఖపై కేసు




**విశ్వంభర, హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో హీరో నాగార్జున మంగళవారం నాంపల్లి కోర్టుకు హాజరుకానున్నారు. మంత్రి కొండా సురేఖ తన కుటుంబ పరువుకు భంగం కలిగించారని.. తమ కుంటుంబ సభ్యుల గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆమె వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ గత శుక్రవారం విచారణకు రాగా.. నాంపల్లి మనోరంజన్ కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. న్యాయమూర్తి సెలవులో ఉన్న నేపథ్యంలో కేసును వాయిదా వేస్తూ.. సోమవారం విచారణ చేపట్టనున్నట్లు మనోరంజన్ కోర్టు ప్రకటించారు. అయితే సోమవారం ఈ పిటిషన్ విచారణకు రాగా.. నాగార్జున లేకపోవడంతో పిటిషన్‌ను మంగళవారానికి వాయిదా వేసింది. నాగార్జున మంగళవారం కోర్టుకు హాజరు కానుండగా.. ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేయనున్నట్లు తెలిపింది. అయితే నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలను రేపే నమోదు చేయాలని నాగార్జున తరపున న్యాయవాది కోర్టును కోరారు.

## అలయ్ బలయ్ ఒక సాంస్కృతిక కార్యక్రమం

### ఈనెల 13న నిర్వహణ: బండారు దత్తాత్రేయ



**విశ్వంభర, హైదరాబాద్ :** అలయ్ - బలయ్ ఒక సాంస్కృతిక కార్యక్రమమని, అన్ని పార్టీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చేదని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా బండారు దత్తాత్రేయ ప్రతి ఏటా నిర్వహించే అలయ్ - బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించి దత్తాత్రేయ సోమవారం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించే అలయ్ -బలయ్ కార్యక్రమం ఏర్పాట్లపై కమిటీతో చర్చించి పలు సూచనలు చేసినట్లు చెప్పారు. అలయ్ బలయ్ రాజకీయ కార్యక్రమం కాదన్నారు. ఈ కార్యక్రమం 19వ వసంతంలోకి అడుగుపెడుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని పార్టీలను ఒక వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా అలయ్ బలయ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. అలయ్ బలయ్ అనేది ఆత్మీయ సమ్మేళనం. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రతిబింబించేదే అలయ్ బలయ్ అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం: జిలుకర రవికుమార్



**విశ్వంభర, బషీర్ బాగ్:** తమ జన్మభూమి పాఖాల గ్రామాన్ని అభివృద్ధి చేయడంతోపాటు విద్య, వైద్యం, సంక్షేమం, పారిశుధ్యంలో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచేలా పాటుపడతామని గ్రామస్తులు నిర్ణయించారు. జనగామ జిల్లా, కొడకండ్ల మండలం, పాఖాల గ్రామానికి చెందిన గ్రేటర్ హైదరాబాద్లో నివాసముంటున్న వారంతా సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాయ్ బాలయ్ కార్యక్రమం జిలుకర రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా పాకాల గ్రామానికి చెందిన గ్రామస్తులు హైదరాబాదులో నివసిస్తూ నేడు కలుసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. త్వరలో గ్రామంలోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి కావాల్సిన కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డా.బాకీ విద్యాకుమార్, ఉప్పుగల్ల సోమయ్య, బోటుమంచి సుధాకర్, గోలి ప్రకాశ్, జిక్కుల జీవరత్నం, మాడారపు ఎల్లయ్య, రాపోలు నర్సయ్య, జక్కుల తార, బాకీ సోనుశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**విశ్వంభర, బషీర్ బాగ్ :** ఇబ్రహీంపట్నంలో సెంటర్ ఫర్ కెరియర్ సెంటర్ లో విద్యార్థులపై కిరాతకంగా దాడి చేసిన హిందూ వాహిని కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని ఓయు జేఏసి చైర్మన్ అశోక్, ప్రభాకర్, బాధితుడు అనిల్, జ్ఞానేశ్వర్, యాదగిరి లు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో దాడిని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులను చెవులు పలిగేలా కొట్టిన వారిని అరెస్టు చేయకుండా పోలీసులు తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు.

# రైతులకు బ్యాంకింగ్ సేవలు అందించాలి



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డీసీసీబీ బ్యాంక్ మేనేజర్లు, సీఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా బ్యాంక్ ద్వారా 2 వేల కోట్ల టర్నోవర్ సాధించిన శుభ సందర్భంగా బ్యాంక్ సిబ్బందితో కలసి చైర్మన్ కేక్ కట్ చేశారు. దీనికి సహకరించిన బ్యాంక్ పాలక వర్గానికి, ఉద్యోగ మిత్రులకు, సహకార సంఘాల అధ్యక్షులకు, ఖాతాదారులకు చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. బ్యాంకింగ్ సేవల విషయంలో ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరతగతిన అందించాలని సూచించారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్, ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. అర్హులైన రైతుల యొక్క రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వాన్ని ప్రదర్శించిన సంఘాల సిబ్బందిని భాద్యులను చేయవలసిందిగా సంబధిత డీసీఓ లకు సమాచారం ఇవ్వాలని బ్యాంక్ సీఈఓ లను ఆదేశించారు. లోన్ రికవరీ, పాలసీ మార్గదర్శకాలపై, విద్య రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, బంగారం రుణాలు, డిపాజిట్స్ పై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం ఉషా, డీజీఎం అశోక్, ఏజీఎంలు మధు, స్రవంతి, కృష్ణ మోహన్, రాజునాయక్, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు, సీఈఓలు పాల్గొన్నారు.

## స్కందమాతా రూపంలో అమ్మవారు



**విశ్వంభర, బాసరః** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజైన సోమవారం బాసర సరస్వతీ అమ్మవారు స్కందమాతా రూపం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు తమ చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు చేయించారు. ఆల యంలో సుహా సిని పూజ, మంత్రపుష్పం, మూల నక్షత్రపూజ, అర్చకులు నిర్వహించారు. ఆరో రోజు భక్తులకు సరస్వతీ అమ్మవారు కాత్యాయని రూపంలో దర్శనం ఇవ్వనున్నారు.

## బీజేపీ ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**విశ్వంభర, హనుమకొండ:** బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండ ఫాతిమా నగర్ వడేపల్లి చెరువు కట్ట వద్ద జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షులు తిరుపతి నాయక్ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి, ఎస్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కళ్యాణ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఎస్టీ మోర్చ నాయకులు రవి నాయక్, గణేష్ నాయక్, నవీన్ నాయక్, డివిజన్ అధ్యక్షులు రఘు నాయక్ పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశ్వంభర, సికింద్రాబాద్ :** రూ.52 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలికానగర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ వద్ద నూతన సీసీ రోడ్డుకు, కుమ్మరి కుంటలో నూతన సీసీ రోడ్డుకు, చిల్కానగర్ గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం పక్కన ఓపెన్ జింకు, నార్త్ కళ్యాణపురి పార్కులో ఓపెన్ జింకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ లో దశలవారీగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, చేయాల్సిన పనులు ఇంకా ఎన్నో ఉన్నాయని దశలవారీగా ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చిల్కానగర్ గుట్ట పైన కూడా ఓపెన్ జిం ఏర్పాటు చేస్తామని, మాట ఇచ్చిన ప్రకారంగా నెలరోజుల్లోపె గుట్ట పైన ఓపెన్ జిం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. నెల రోజుల్లో ఓపెన్ జిం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకు వస్తామన్నారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయింపజేసే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణికి 59 దరఖాస్తులు



**విశ్వంభర,సూర్యాపేట:** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చే ప్రతి దరఖాస్తును ఎక్కువ రోజులు పెండింగ్ లో ఉంచకుండా వేగంగా ఖచ్చితమైన సమాధానం అర్జీ దారులకి చూపాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉద్యోగులందరికీ బయోమెట్రిక్ విధానం ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు అందరు తమ సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకునేవిధంగా చూడాలని, ఒకవేళ సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయకపోతే సంబంధిత శాఖ జిల్లా అధికారి నే పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందని, అలాగె సిబ్బంది అందరు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. నేటి ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 20 దరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖ కి సంబంధించి 7 దరఖాస్తులు, జిల్లా సంక్షేమ శాఖ కి సంబందించి 7 దరఖాస్తులు,డీ ఆర్ డీ ఏ కి సంబంధించి 5 దరఖాస్తులు, వ్యవసాయ శాఖ కి సంబందించి 4 దరఖాస్తులు, ఇతర శాఖ లకి సంబందించి 16 దరఖాస్తులు, మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డీ ఆర్ డీ ఏ వి వి అప్పారావు, ఇంచార్జి డీ పీ ఓ నారాయణ రెడ్డి, డీ ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డీ యం హెచ్ ఓ కోటాచలం, డీ టీ డీ ఓ శంకర్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి (దసరా) మహోత్సవములో ఐదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరి లలిత త్రిపుర సుందరి మాత దర్శనం సందర్భంగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకున్నారు. భద్రకాళి ఆలయాన్ని సందర్శించేందకు వచ్చిన సందర్భంగా అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు.

## హత్య కేసును ఛేదించిన జగద్గిరిగుట్ట పోలీసులు




**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అల్విన్ కాలనీలో నివాసం ఉంటున్న వెంకట అప్పన్నారెడ్డి మేఘా ఇంజనీరింగ్ లో ఏజీఎంగా పని చేస్తున్నాడని జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపారు. గతంలో కాకినాడ షిప్ యార్డ్ లో ద్వారక నాథ్ రెడ్డితో కలిసి వ్యాపారం చేస్తున్న క్రమంలో ఇద్దరికి ఆర్థిక లావాదేవీల విషయంలో తేడా వచ్చిందని తెలిపారు. ఆర్థిక లావాదేవీలలో భాగంగా ద్వారాకనాథ్ రెడ్డి 30 లక్షలు వెంకటఅప్పన్నా రెడ్డికి ఇవ్వదేలాడని. ఈ నెల 6వతేది డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ద్వారాకరెడ్డి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడని పోలీసులు తెలిపారు. వెంకటఅప్పన్నారెడ్డి ద్వారాకరెడ్డి ఇంటికి వెళ్లి డబ్బులు విషయం అడిగాడు. డబ్బులు ఇవ్వకుండా ఉండాలని భావించిన ద్వారాకరెడ్డి వెంకటఅప్పన్నారెడ్డిని కిడ్నాప్ చేయడానికి 5 గురు వ్యక్తులను మాట్లాడుకున్నాడని. ఐదుగురు నిందితులు వైఎస్సార్ కడప జిల్లా వాసులుగా పేర్కొన్నారు. వారు పక్కా రెక్కీ నిర్వహించి కిడ్నాప్ చేయాలని స్కెచ్ వేశారని. వెంకటప్పన్న రెడ్డి ఆఫీస్ నుండి ఇంటికి వస్తున్న క్రమంలో కారును అడగించి మత్తు ఇచ్చి బీచ్ పల్లి వద్ద కృష్ణ నదిలో పడేసారని తెలిపారు.వెంకటప్పన్న రెడ్డి మృతదేహాన్ని కృష్ణానదిలో దాదాపు 15 కిలోమీటర్ల దూరంలో గుర్తించామని. 100 సీసీ కెమెరాలు, ఇతర టెక్నికల్ ఏవిడెన్స్ ఆధారంగా ఈ కేసుని దర్యాప్తు చేశామని జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపారు. ఏ1 ద్వారాకరెడ్డి పరారీలో ఉన్నాడని అన్నారు. నిందితులను కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు సేకరిస్తామని తెలిపారు.

# సింగపూర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..!






**విశ్వంభర, సింగపూర్:** సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వ ర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక టాంపినీస్ సెంట్రల్ పార్క్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంబరాన్నం టాయి. పితృ అమావాస్యనాడు ప్రారంభమై, తొమ్మిది రోజుల పాటు కొనసాగి, చివర్లో సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ వేడు కల్లో, మహిళలు పూలనే గౌరమ్మగా పేర్చి రోజుకో బతుకమ్మగా పూజించి ఆశీస్సులు పొందడం సంప్రదాయం. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకలకు సింగపూర్ లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆడ పడచులు, పిల్లలు, పెద్దలు హాజరయ్యారు. పూలతో తయారు చేసిన అందమైన బతుకమ్మలను మధ్యలో ఉంచి, అందరూ కలిసి వలయాకారంలో జానపద పాటలు పాడుతూ, ఆడుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆనందంగా వేడుక జరు పుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో చిన్నాపెద్దా అందరూ ఆడిపాడి ఈ వేడుకను మరింత రంగరించారు. ఈ సంద ర్భంగా సింగపూర్ స్థానికులు కూడా వేడుకను ఆసక్తిగా తిలకిం చారు. కార్యక్రమం ముగిసిన తర్వాత బతుకమ్మలను శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిని, దాని విశిష్టతను వివరించారు. ఈ పండుగ తెలుగువారి ఐక్యతను ప్రపంచమం తా చాటుతుందనీ, సింగపూర్ లో కూడా ఈ సంబరం నిర్వహించడం వల్ల తెలుగువారంతా ఒక్కటైనట్లు అనిపిస్తోం దని అన్నారు. తెలుగు సమాజంలో సభ్యత్వం తీసుకోవాలని, అందరూ కలిసి ఈ సంస్కృతి పునరుద్ధరణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమ నిర్వాహకులు పుల్లనగారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆర్‌ఆర్‌హెచ్‌సీ , నార్వాణి టాంపినీస్ సిసి ఐఎఇసి వంటి స్థానిక సంస్థల సహకారంతో సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరిగాయని చెప్పా రు. ముఖ్యంగా బతుకమ్మల అందం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమంగా అలంకరించిన మూడు బతు కమ్మలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు, అలాగే ఈ సంవత్సరం 8 ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రధానం చేశారు. కొత్త సుప్రియ సారధ్యంలో నడుస్తున్న 'అమ్మ చారిటబుల్' సంస్థ సహకారంతో ఈ బహుమతులు అందించామన్నారు. గౌరవ కార్యదర్శి పోలిశెట్టి అనిల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుమారు 2000 మంది హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారని, వారికి కార్యక్రమానంతరం కుంభకర్ణ, మిస్టర్ బిరియానీ, ఫ్లేవర్స్, తందూర్ లాంజ్, ఆంధ్రా కర్రీ, బంజార రెస్టారెంట్ వంటి వారి భాగస్వామ్యం లో భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేడుకను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాల మాధ్యమాల ద్వారా సుమారు 6000 మంది ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారని, 10 మంది లక్కీ విజేతలకు వెండి, ఇతర ఆకర్షణీయ బహుమతులు అందజేశారని చెప్పారు. సింగపూర్ లో తెలుగు వాసుల ఐక్యతను చాటుతూ, వారి సాంస్కృతిక భావాలను పదిలపరిచిన ఈ బతుకమ్మ వేడుక సింగపూర్ తెలుగు సమాజానికి మరింత గౌరవం తీసుకొచ్చినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## మహా చండీ అవతారంలో బోనాల జాతర



**విశ్వంభర, మెట్ పల్లి:** మెట్ పల్లి త్రిశక్తి ఆలయంలో ఐదవ రోజు మహా చండీ అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. శ్రీ మహా చండీ అమ్మవారి అనుగ్రహం కొరకు భక్తులు భారీ ఎత్తున బోనాలు సమర్పించారు. త్రీ శక్తి ఆలయము నుండి మఠం వాడలో గల పోచమ్మ తల్లికి బోనాల ఊరేగింపు తీన్మార్ డప్పు దరువులతో డిజె చప్పుల్ల మధ్య అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 28 సంవత్సరాల నుండి దసరా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా బోనాల జాతర జరుపుతామని ఐదు బోనాలతో ప్రారంభమైన బోనాల జాతర వందల సంఖ్య వరకు చేరిందని దుర్గ నవరాత్రులలో బోనాలు సమర్పిస్తే పిల్లాపాపలు బోనం తీసిన గృహస్తులు సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లుతారని అన్నారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు మార్కండేయ నవదుర్గ కమిటీ సభ్యులు, త్రిశక్తి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

ఆర్కపల్లి గ్రామ పంచాయితిలోని శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన దుర్గాదేవి సోమవారం 5వ రోజు మహా చండీ దేవిగా అవతరించి, పూజలు అందుకొని భక్తులకు దర్శనం ఇచ్చింది. దీక్షా భక్తులు యాచారపు కాటంరాజు గౌడ్ ఆధ్వర్యంలో భక్తులు, యాచారపు సందీప్ గౌడ్, మురుపోజు ఐశ్వర్ చారి, యాచారపు బిక్కు గౌడ్, మొకురాల మయాచారి, దండు కార్తీక్ గౌడ్, ఆదిమళ్ళ, యాచారపు శేఖర్ గౌడ్, కొందరు బాల భక్తులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దండు శ్రీనివాస్ గౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు రాములు గౌడ్, తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తోపాటు తీర్థప్రసాదములు స్వీకరించారు. అమ్మవారి పూజా నిర్వహితులు, యాచారపు బిక్కు గౌడ్, మాజీ ఉప సర్పంచ్, కుటుంబ సభ్యులు.


– విశ్వంభర, మాడ్గుల



## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన



**విశ్వంభర, సూర్యాపేట:** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మద్దిరాల ఎస్ఐ వీరన్న మద్దిరాల మండల కేంద్రంలోనీ కుక్కడంలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులు, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెచ్.సి మల్లయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అన వసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు. పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. హెూంగార్డ్ వెంకన్న, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోప య్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగార్జున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిర్మూలన ఇంటి నుంచే ప్రారంభం కావాలి: పవన్ కల్యాణ్

**విశ్వంభర, మంగళగిరి:** పర్యావరణాన్ని పరిరక్షించి, జీవవైవిధ్యాన్ని కాపాడినప్పుడే 'వసుధైక కుటుంబం' అనే పేరు సార్థకమవుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని అరణ్య భవన్‌లో నిర్వహించిన 70వ వన్యప్రాణి వారోత్సవాల ముగింపు సభకు ఆయన హాజరయ్యారు. వారోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన జంతువుల బొమ్మలను ఆసక్తిగా తిలకించారు. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం రూపొందించిన మెరైన్ ఫానా యాప్‌ను పవన్ ప్రారంభించారు. కింగ్ కోబ్రాల సంరక్షణ బ్రోచర్‌ని ఆయన ఆవిష్కరించారు.వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజయం సాధించిన వారికి పవన్ బహుమతులు ప్రదానం చేశారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే ప్రజలంతా ప్లాస్టిక్‌ని నిర్మూలించాలన్నారు. అది ఇంటి నుంచే ప్రారంభం కావాలని పవన్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కౌలు చట్టం అమలుకు ప్రభుత్వం సిద్ధం - అచ్చెన్నాయుడు



**విశ్వంభర, గుంటూరు:** గుంటూరు కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. కౌలురైతుల చట్టంపై 5 జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించారు. 1956లోనే కౌలురైతుల చట్టాన్ని తీసుకొచ్చారని, అయితే, 2011లో చట్టంలో చేసిన మార్పుల కారణంగా సమస్యలు వచ్చాయన్నారు.

''గత ఐదేళ్లలో కౌలురైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. రైతులు, కౌలుదారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రాంతీయ సదస్సుల ద్వారా అభిప్రాయాలు తీసుకొని చట్టం రూపకల్పన చేశాం. తొలి ప్రాంతీయ సదస్సు గుంటూరులో నిర్వహించాం. అందరికీ ఆమోదయోగ్యమైన కౌలు చట్టం అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది'' అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## గల్ఫ్ మృతులకు ఎక్స్‌గ్రేషియా.. తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు




**విశ్వంభర, హైదరాబాద్:** గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. గల్ఫ్ మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేయనుంది. బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతర్, సౌదీఅరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో 2023 డిసెంబరు 7 తర్వాత మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా వర్తిస్తుందని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి పేరుతో మార్గదర్శకాలు జారీ అయ్యాయి.కార్మికులు మృతి చెందిన ఆరు నెలల్లోగా భార్య, పిల్లలు లేదా తల్లిదండ్రులు ఆయా జిల్లా కలెక్టర్లకు దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. మరణ ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు, బ్యాంకు ఖాతా తదితర వివరాలు అందించాలి. ఆర్థిక సాయం రూ. 5 లక్షలు నేరుగా మృతుల కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు సీఎస్ వెల్లడించారు.

## మేం నిత్యం రైతులతో తిరుగుతున్నాం

### ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ మాకు తాకేది: మంత్రి తుమ్మల

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ తమకు తాకేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో భాగంగా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారాస, భాజపాపై విమర్శలు చేశారు. ''మేం నిత్యం రైతులతో తిరుగుతున్నాం. ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే మాకు నిరసన సెగ తాకేది. అధికారం కోల్పోయిన బాధ ఒకరిది.. అధికారంలోకి రావాలనే బాధ మరొకరిది. రైతు రుణమాఫీ ప్రధాని మోదీకి కనిపించడం లేదా?'' అని తుమ్మల వ్యాఖ్యానించారు.



# భారత టూరిస్టులు మా దేశానికి రావాలి

- న్యూదిల్లీ మాకు విలువైన భాగస్వామి
- మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు



**దిల్లీ:** భారత టూరిస్టులు తమ దేశంలో పర్యటించాలని మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆహ్వానించారు. ఆయన నాలుగు రోజుల పర్యటన కోసం భారత్ కు వచ్చారు. ఈసందర్భంగా ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ.. భారతీయులు తమ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతున్నారని వ్యాఖ్యానించారు. ముయిజ్జు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తీసుకున్న నిర్ణయాలు, ఆ ప్రభుత్వ మంత్రులు చేసిన వ్యాఖ్యలతో భారత్‌మాల్దీవుల సంబంధాలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఈ తరుణంలోనే ఆయన నుంచి ఈ స్పందన వచ్చింది. ''భారత భద్రతను బలహీనపరిచేలా మాల్దీవులు వ్యవహరించదు. న్యూదిల్లీ మాకు విలువైన భాగస్వామి. రక్షణ సహా ఇతర రంగాల్లో ప్రాధాన్యం ఉంటుంది. మేం వివిధ రంగాల్లో ఇతర దేశాలతో సహకారాన్ని పెంపొందించుకుంటున్నప్పుడు.. మా చర్యలు మా ప్రాంత భద్రత, స్థిరత్వంపై రాజీ లేకుండా ఉండేలా చూసుకుంటాం. మా పొరుగువారు, స్నేహితులపై గౌరవంతో వ్యవహరించడం మా డీఎన్‌ఏలో ఉంది'' అని వెల్లడించారు. మాల్దీవ్స్ ఫస్ట్ విధానం గురించి ప్రస్తావిస్తూ.. ''అంతర్జాతీయ సంబంధాల్లో వైవిధ్యతను చూపడం మాల్దీవులకు చాలా అవసరం. అలాగే ఏ ఒక్క దేశం పైనా అతిగా ఆధారపడటం తగ్గించుకోవాల్సి ఉంది'' అని అన్నారు. అయితే దానివల్ల భారత ప్రయోజనాలు దెబ్బతినవని వ్యాఖ్యానించారు. ఈసందర్భంగానే భారత టూరిస్టులకు ఆహ్వానం పలికారు. ఈ ఏడాది జనవరిలో మోదీ లక్షద్వీప్‌లో పర్యటించారు. కొంతసేపు సముద్రం ఒడ్డున సేదతీరారు. అనంతరం సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు.. తమ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోవాలని కోరుతూ.. అక్కడి ఫొటోలను షేర్ చేశారు. ఈ పర్యటనతో స్థానిక పర్యటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. దీనిపై అప్పటి మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. పర్యటక రంగంలో మాల్దీవులతో పోలిస్తే.. లక్షద్వీప్ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోందని పోస్టు పెట్టారు. దాంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. అలాగే భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ వివాదాలు మాల్దీవుల పర్యాటక రంగంపై పెను ప్రభావం చూపాయి. ఇదిలాఉంటే.. ముయిజ్జు అక్టోబర్ 10 వరకు భారత్‌లో పర్యటన కొనసాగనుంది.


**మీకు కష్టమొస్తే.. మేమున్నాం**
**మాల్దీవులకు మోదీ భరోసా**

భారత ప్రధాని నరేంద్రమోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.

''ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశం చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం'' అని మోదీ వెల్లడించారు. అలాగే ఒక ఎయిర్ పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అడ్డు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు.

# భారత్-చైనా సరిహద్దులో డ్రోన్ల కలకలం

### చైనాకు చెందినవిగా ప్రభుత్వం భావన
### హిమాచల్ ప్రదేశ్ మంత్రి జగత్‌సింగ్ నేగీ అనుమానం



**సిమ్లా:** హిమాచల్‌లోని భారత్‌చైనా సరిహద్దులో డ్రోన్లు కలకలం రేపాయి. రాష్ట్రంలోని కిన్నౌర్ జిల్లాలో ఇటీవల కనిపించిన డ్రోన్లు చైనాకు చెందినవిగా ప్రభుత్వం భావిస్తోంది. నిఘా, గూఢచర్యం కోసమే చైనా వీటిని ఉపయోగిస్తున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి జగత్‌సింగ్ నేగీ అనుమానం వ్యక్తం చేశారు.

సరిహద్దు వెంబడి ఉన్న షిప్కీ లా, రిషి డోగ్రీ గ్రామాల్లో డ్రోన్ల కదలికలు ఇటీవల ఎక్కువైనట్లు మంత్రి జగత్‌సింగ్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా ఇటువంటి డ్రోన్లు గుర్తించామని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. వాస్తవాధీన రేఖ వెంట రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ క్రమంలో నిఘా, గూఢచర్యాన్ని తోసిపుచ్చలేమన్నారు. వీటి కదలికలను పోలీసులతో పాటు సైన్యం కూడా గుర్తించిందన్నారు.

కిన్నౌర్ జిల్లాలోని రెండు గ్రామాలు కలిసి చైనాతో దాదాపు 240 కి.మీ సరిహద్దును కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతంలోనే తొమ్మిది అత్యంత ఎత్తైన పర్వతాలు ఉన్నాయి. భారత గగనతలంలో చైనా డ్రోన్లు ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని, దీనిపై కేంద్రం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. ఇదిలాఉంటే, ఇదే జిలాల్లో ఉన్న 55 సరిహద్దు గ్రామాలను 'వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్'లో చేర్చిన కేంద్ర ప్రభుత్వం.. మౌలిక వసతులతో సహా అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తోంది.

మరోవైపు, పొరుగు దేశాలపై నిఘా వేయడానికి చైనా ప్రత్యేక బెలూన్లను వినియోగిస్తుందన్న వాదన ఉంది. ఇటువంటి బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన ఇటీవల తీవ్రంగా సాధన చేసినట్లు సమాచారం. దాదాపు 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువును కూల్చడంపై కొన్ని నెలల క్రితం తూర్పు ఎయిర్ కమాండ్‌లో శిక్షణ జరిగినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

# కాళీయమర్దనం అవతారంలో దర్శనమిచ్చిన శ్రీవారు

- వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు..
- కల్పవృక్ష వాహనంపై, సర్వభూపాల వాహనంపై భక్తులకు అభయమిచ్చిన మలయప్ప స్వామి

**విశ్వంభర, తిరుమల:** కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్పవృక్ష వాహనంపై శ్రీవారి వైభవాన్ని తిలకించి భక్తులు పులకించిపోయారు. ఇవాళ రాత్రి స్వామి వారికి సర్వభూపాల వాహనసేవ జరగనుంది.


సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి...

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం రాత్రి సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి విహరించారు. కాళీయమర్దనం అవతారంలో విహరిస్తూ భక్తులకు స్వామివారు దర్శనమిస్తున్నారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తిరుమల మాడవీధులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గోవింద నామస్మరణలతో తిరుమల గిరులు మార్మోగాయి.



# గుజరాతీ నృత్యం 'గర్బా'పై ప్రధాని పాట

### ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన మోదీ






**దిల్లీ:** నవరాత్రి సందర్భంగా గుజరాతీల సంప్రదాయ నృత్యమైన 'గర్బా'పై ప్రధాని నరేంద్ర మోదీ ఒక ప్రత్యేకమైన పాటను రాశారు. ఆ పాటను సోమవారం ఆయన తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ''ఈ పవిత్ర నవరాత్రుల్లో దుర్గాదేవిని ప్రజలు ఐక్యంగా, వివిధ రకాలుగా ఆరాధిస్తారు. ఈ ప్రత్యేక సమయంలో అమ్మవారి శక్తి, దయను కీర్తిస్తూ 'ఆవతీ కాలయ్' అనే గర్బా పాటను రాశాను. మనందరిపై దుర్గా దేవి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నా.' అని ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆవతీ కాలయ్' పేరుతో ప్రధాని మోదీ రాసిన గర్బా గీతాన్ని గాయని పూర్వా మంత్రి పాడారు. పూర్వా మంత్రి అద్భుతమైన గాయకురాలు అని, చాలా చక్కగా పాడారని ప్రధాని నరేంద్ర మోదీ మరో పోస్టులో ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.'మోదీ సుదీర్ఘ రాజకీయ ప్రయాణమే స్ఫూర్తి' మరోవైపు, ఒక వ్యక్తి తన జీవితాంతం దేశ సేవ ఎలా చేస్తారని చెప్పడానికి ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ ప్రయాణం నిదర్శనమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మోదీ రాజకీయాల్లోకి వచ్చి 23 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ఈ విధంగా పేర్కొన్నారు. '2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు 13 ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానిగా సోమవారంతో 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణమే, ప్రజా సేవ కోసం ఒక వ్యక్తి తన జీవిత మొత్తాన్ని ఎలా అంకితం చేయగలరనే విషయానికి ప్రతీక. ఆయన రాజకీయ ప్రయాణంలో నిరంతరం హోంమంత్రిగా తోడుగా ఉండటం నా అదృష్టం. పేదల సంక్షేమం, భద్రత, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా దేశాన్ని అభివృద్ధి చేయడం కోసం ఎలా పని చేయాలో ప్రధాని నరేంద్ర మోదీ చూపించారు. 23 ఏళ్లుగా నిరాటంకంగా, అలసిపోకుండా, తనను తాను పట్టించుకోకుండా దేశానికి, ప్రజల సేవకే అంకితం ఇచ్చారు' అని అమిత్ షా ఎక్స్ వేదికగా కొనియాడారు.

### పైడితల్లి ఉత్సవాలకు
# స్పీకర్ ఓం బిర్లాకు ఆహ్వానం

**దిల్లీ:** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆహ్వానించారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వంశీయుల అభీష్టం మేరకు ఆహ్వానం పలికినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 13 నుంచి 15 వరకు పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఓం బిర్లాను కలిసిన సందర్భంగా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అప్పలనాయుడు ఆయనకు అందజేశారు.



## లోక్‌సభ, 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో

### కాంగ్రెస్ వ్యయం రూ.585 కోట్లు..!

**దిల్లీ:** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం) అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ దాదాపు రూ.585 కోట్లు ఖర్చు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించింది. ప్రకటనలు, మీడియా ప్రచారానికి రూ.410 కోట్లు, సామాజిక మాధ్యమాలు, యాప్‌లు ఇతర మార్గాల్లో వర్చువల్ ప్రచారాలకు దాదాపు రూ.46 కోట్ల ఖర్చు చేసినట్లు తెలిపింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం వేళ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర స్టార్ క్యాంపెయినర్ల విమాన ప్రయాణాలకు దాదాపు రూ.105 కోట్లు ఖర్చయినట్లు హస్తం పార్టీ వెల్లడించింది. ఎన్నికల్లో పోటీ కోసం రాహుల్ గాంధీ సహా పలువురు కీలక లోక్‌సభ అభ్యర్థులకు రూ.11.20 కోట్లు అందజేసింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు, ఇతర ప్రచార సామగ్రి ముద్రణకు రూ.68.62 కోట్లు ఖర్చు చేసింది.

## ఈడీ కస్టడీకి సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణ

**విశ్వంభర, హైదరాబాద్:** స్థిరాస్తి ప్రాజెక్టుల పేరుతో వినియోగదారులను నిండా ముంచిన సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఆ సంస్థ ఎండీ భూదాటి లక్ష్మీనారాయణను కస్టడీలోకి తీసుకునేందుకు నాంపల్లి కోర్టు అనుమతించింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గత నెల 29న లక్ష్మీనారాయణను అరెస్టు చేసిన ఈడీ అధికారులు.. దర్యాప్తులో భాగంగా 10 రోజుల కస్టడీకి అనుమతించాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ నెల 14 నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు కస్టడీకి అంగీకరించింది. ఈడీ కార్యాలయంలో దర్యాప్తు కొనసాగనుంది. ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో పలువురు వినియోగదారుల నుంచి రూ.కోట్లలో డబ్బులు వసూలు చేసినట్లు ఇన్‌ఫ్రా సంస్థపై ఆరోపణలు ఉన్నాయి. సుమారు 700 మంది కస్టమర్ల నుంచి రూ. 360 కోట్లు వసూలు చేసినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఇప్పటి వరకు ఈ కేసులో సంస్థకు చెందిన రూ.161.50 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

## సికింద్రాబాద్-నాగ్‌పుర్ వందేభారత్‌కు బాంబు బెదిరింపు



**విశ్వంభర, హైదరాబాద్:** సికింద్రాబాద్‌నాగ్‌పుర్ వందేభారత్ రైలుకు బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. వందేభారత్‌లో బాంబు ఉందని ఆగంతుకుడు పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే స్పందించిన పోలీసులు బాంబు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేశారు. రైలులో బాంబు లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. బాంబు ఉందని చెప్పిన లింగంపల్లికి చెందిన ఐటీ ఉద్యోగి మధుసూదన్‌ను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.

## అమెరికా వలసదారుల్లో చెడు జన్యువులు: ట్రంప్ ఆరోపణలు

**వాషింగ్టన్ :** అమెరికాలో ఉన్న వలసదారుల్లో చెడు జన్యువులు ఉన్నాయని మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. వారు హత్యలు చేయడానికి వెనకాడరని పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా 'హ్యూ హెవిట్' రేడియో షోలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జైళ్లలో ఉండి, నేరచరిత్ర ఉన్న లక్షలాది మంది వలసదారులను అధ్యక్షుడు జో బైడెన్, డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ అమెరికాలో ఉండేందుకు అనుమతించారన్నారు. సరిహద్దులను తెరిచి ఉంచడం ద్వారా 13వేల మంది హంతకులు అమెరికాకు వలస వచ్చినట్లు పేర్కొన్నారు. వారిలో చాలా మంది ఒకటి కంటే ఎక్కువ హత్యలు చేశారన్నారు. వారిప్పుడు సంతోషంగా అమెరికాలో నివసిస్తున్నట్లు తెలిపారు. హంతకుల్లోనే చెడు జన్యువులు ఉంటాయని, ఇది తాను నమ్ముతానని పేర్కొన్నారు. ఇలాంటి చెడు జన్యువులు ఉన్న చాలా మంది అమెరికాకు వలసవచ్చినట్లు తెలిపారు. నేర చరిత్ర ఉన్న వారు ఇక్కడ ఉండడానికి అనుమతి లేదన్నారు.






# పదకొండేండ్ల కల సాకారం..

## సెయింట్ లూసియాకు తొలి ట్రోఫీ

**విశ్వంభర (క్రీడా విభాగం) :** సెయింట్ లూసియా కింగ్స్ జట్టు చరిత్ర సృష్టించింది. కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో తొలిసారి చాంపియన్‌గా అవతరించింది. డిఫెండింగ్ చాంపియన్ గయానా అమెజాన్ వారియర్స్‌కు చెక్ పెడుతూ.. 11 ఏండ్లుగా ఊరిస్తున్న ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. ఆదివారం జరిగిన ఫైనల్లో రోస్టన్ ఛేజ్ (1/13, 39 నాటౌట్) ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. దాంతో, 6 వికెట్ల తేడాతో గెలుపొందిన సెయింట్ లూసియా ట్రోఫీ కలను సాకారం చేసుకుంది.కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ లూయిస్ తొలిసారి విజేతగా అవతరించింది. 11 ఏండ్ల నిరీక్షణకు తెరదించుతూ మెగా టోర్నీలో చాంపియన్ ట్యాగ్ సొంతం చేసుకుంది. ఫాఫ్ డూప్లెసిస్ సారథ్యంలోని సెయింట్ లూసియా ఈ సీజన్ ఆసాంతం ప్రత్యర్థులను వణికించింది.ఇక జరిగిన ఆదివారం ఫైనల్లో అదే జోరు చూపిస్తూ డిఫెండింగ్ చాంపియన్ గయానా అమెజాన్ వారియర్స్‌ను చిత్తుగా ఓడించింది. 139 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలోనే ఛేదించి ట్రోఫీని పట్టేసింది. టాపార్డర్ విఫలమైనా రోస్టన్ ఛేజ్ (39 నాటౌట్), అరోన్ జోన్స్ (48)లు అజేయంగా నిలిచి జట్టును గెలిపించారు ఆ మూడు వికెట్లతో..

గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో మొదట బ్యాటింగ్ చేసిన గయానా వారియర్స్ 138 రన్స్ చేసింది. నూర్ అహ్మద్(3/19) విజృంభణతో ఓపెనర్ మోయిన్ అలీ(14), విధ్వంసక హిట్టర్ షిమ్రన్ హెట్‌మైర్(11), రీఫర్(13)లు డగౌట్‌కు చేరారు. 45 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన గయానా టీమ్‌ను ఆల్‌రౌండర్లు రొమారియో షెపర్డ్(19), ప్రిటోరియస్(25)లు ఆదుకున్నారు. ఆఖర్లో ధనాధన్ ఆడి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించారు. సెయింట్ లూసియా హీరో రోస్టన్ చేజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు రాగా.. యువ స్పిన్నర్ నూర్ అహ్మద్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలుచుకున్నాడు.

# 100 శాతం ఫిట్‌గా ఉంటేనే షమీని తీసుకోండి: మనోజ్ తివారీ




**విశ్వంభర(క్రీడా విభాగం) :** టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమి గత ఏడాది జరిగిన వన్డే ప్రపంచకప్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం కోలుకుంటున్న అతడు టీమ్‌ఇండియాలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఈ క్రమంలోనే తనకు మళ్లీ గాయం తిరగబెట్టిందని వస్తున్న వార్తలను అతడు ఖండించాడు. ఈ క్రమంలోనే టీమ్‌ఇండియా యాజమన్యానికి భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక సూచన చేశాడు. షమి ఫిట్‌నెట్ గురించి ప్రస్తావిస్తూ.. బీసీసీఐను హెచ్చరించాడు.

ఈ ఏడాది నవంబర్‌లో బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే షమి ఎంపికపై మనోజ్ మాట్లాడారు. ''షమి టీమ్‌ఇండియా ఆస్తి. త్వరలో కీలక టోర్నమెంట్లు జరగనున్నాయి. అయితే.. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లు 100 శాతం ఫిట్‌గా ఉండడం ఎంతో ముఖ్యం. ఎందుకంటే ఇది క్లబ్ క్రికెట్ కాదు. ఇలాంటి కీలక సమయాల్లో 80 శాతం మాత్రమే ఫిట్‌గా ఉన్న వారిని ఎంపిక చేసి ఆస్ట్రేలియాకు ఎలా తీసుకెళ్తారు? అందుకే 100 శాతం ఫిట్‌గా ఉంటేనే షమిని తీసుకుంటే బాగుంటుంది'' అని మనోజ్ తివారీ పేర్కొన్నాడు.

కాగా.. 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌కు షమి చివరిసారిగా ఆడాడు. మోకాలికి శస్త్రచికిత్స కారణంగా అప్పట్నుంచి విశ్రాంతి తీసుకున్న అతడు.. ఐపీఎల్ 2024 సీజన్‌లోనూ ఆడలేదు. టీమ్‌ఇండియాలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు షమి ఇప్పుడిప్పుడే ప్రాక్టీస్ చేస్తున్నాడు. రంజీ ట్రోఫీలో ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకొని ఆసీస్ టెస్టు సిరీస్ నాటికి సిద్ధం కావాలనే లక్ష్యంతో ఉన్నాడు. ఈ క్రమంలోనే మోకాలిలో సమస్య మళ్లీ తిరగబెట్టినట్లు వచ్చిన వార్తలపై షమి స్పందించాడు. తాను రికవరీ అవడానికి ఎంతో కష్టపడుతున్నానని.. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో ఆడనని అటు బీసీసీఐ కానీ, తాను గానీ చెప్పలేదన్నాడు. ఈ క్రమంలోనే స్పందించిన మనోజ్ తివారీ.. షమిని ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# జిమ్నాస్టిక్స్‌కు దీప వీడ్కోలు..



**విశ్వంభర(క్రీడా విభాగం) :** ఒలింపిక్‌లో కొద్దిలో పతకం చేజార్చుకున్న భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ సంచలన నిర్ణయం తీసుకుంది. తనకెంతో ఇష్టమైన ఆర్టిస్టిక్ జిమ్నాస్ట్ ఆటకు వీడ్కోలు పలికింది. 31 ఏండ్ల వయసున్న దీప సోమవారం తాను జిమ్నాస్ట్ క్రీడకు అల్విదా పలుకుతున్నట్టు వెల్లడిచింది. ఎక్స్ పోస్ట్ ద్వారా తన నిర్ణయాన్ని అభిమానులతో పంచుకున్న ఆమె ఏం చెప్పిందంటే..?

భారత్‌లో జిమ్నాస్ట్ అంటే మొదట గుర్తొచ్చే పేరు దీప కర్మాకర్. ఈశాన్య రాష్ట్రం నుంచి వచ్చిన ఆమె ఈ ఆటలో ఎన్నో శిఖరాలు అధిరోహించింది. అంతర్జాతీయ, దేశ స్థాయి పోటీల్లో ఎన్నో మెడల్స్ కొల్లగొట్టింది. పారిస్ విశ్వక్రీడల్లో నాలుగో స్థానంతో పతకం చేజార్చుకున్న దీప ఒలింపిక్ పతకం ఒక్కటే లోటుగా 25 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు దీప వీడ్కోలు పలికింది. ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ అంతర్జాతీయ వేదికలపై తలపడడం , మార్పులకు తన శరీరం సహరించకపోవడం వంటివి దీప వీడ్కోలు నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. మ్యాట్‌కు వీడ్కోలు పలుకుతున్నా. నా సుదీర్ఘ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. కొత్త అధ్యాయం మొదలు పెట్టబోతున్నా అని దీప ఓ పోస్ట్ పెట్టింది.

ఈశాన్య రాష్ట్రమైన త్రిపురకు చెందిన దీపా 2014లో జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్‌తో వెలుగులోకి వచ్చింది. ప్రొడునోవ వాల్ట్‌లో అత్యధిక పాయింట్లు సాధించి కాంస్య పతకం గెలిచింది. దాంతో, ఆమె పేరు భారతీయ పత్రికల్లో, టీవీల్లో మారుమోగిపోయింది. ఆ తర్వాత 2016 రియో ఒలింపిక్స్‌లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన దీప 4 స్థానంలో నిలిచింది. వరల్డ్ కప్‌లో మెడల్ సాధించిన దీప మరోసారి భారత దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసింది.

డోప్ టెస్టు.. మాయని మచ్చ

భారత ఆశాకిరణంగా వెలుగొందుతున్న దీప ఈమధ్య తన కెరీర్‌ను ప్రశ్నార్థకం చేసుకుంది. డోపింగ్ టెస్టులో పట్టుబడిన ఆమెపై అంతర్జాతీయ డ్రగ్స్ నిషేధ సంస్థ 21 నెలల నిషేధం విధించింది. అయితే.. ఇన్నేళ్లలో ఎన్నడూ కూడా నిషేధిత పదార్థాలను తీసుకోవాలనే ఆలోచనే తనకు రాలేదని, తనకు తెలిసింది జిమ్నాస్ట్ మాత్రమే దీప వాపోయింది. అంతేకాదు దేశానికి చెడ్డ పేరు తీసుకొచ్చే పని ఎప్పుడూ చేయను అని దీపా తన ఎక్స్‌లో వెల్లడించింది.

'2021 అక్టోబర్‌లో నా శాంపిల్‌ను తీసుకొని డోప్ టెస్టుకు పంపారు. హిగెనమినె - ఎస్3 బీటా 2 అనే నిషేధిత ఉత్ప్రేరకం ఉండడంతో టెస్టులో పాజిటివ్ వచ్చింది. అసలు ఆ పదార్థం నా శరీరంలోకి ఎలా వచ్చిందో తెలియదు. అయితే.. అంతర్జాతీయ సమాఖ్య నా విషయంలో తొందరగా నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకంతో నేను ఈ నిషేధాన్ని అంగీకరిస్తున్నా. ఈ వ్యవహారం మొత్తం సహృదయ వాతావరణంలో జరిగినందుకు నాకు సంతోషంగా ఉంది' అని దీప రాసుకొచ్చింది. ఆఖరి సారిగా దీప సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో ఆమె పోటీ పడింది.

# శ్రీలంక రాత మార్చిన 'సూరీడు'..

## రెండు నెలల్లోనే కోచ్‌గా ప్రమోషన్



**విశ్వంభర (క్రీడా విభాగం) :** పొట్టి వరల్డ్ కప్‌లో లీగ్ దశలోనే నిష్క్రమించిన తర్వాత మాజీ చాంపియన్ అయిన శ్రీలంక పని అయిపోయింది.. చిన్న జట్లకు కూడా పోటీ ఇవ్వలేకపోతోంది అనే విమర్శలు వచ్చాయి. కానీ, రెండంటే రెండే నెలల్లో లంక ఆట మారింది. స్వదేశంలో టీమిండియాపై వన్డే సిరీస్, అనంతరం ఇంగ్లండ్‌పై ఓవల్ మైదానంలో చిరస్మరణీయ విజయం లంక పోరాటపటిమకు అద్దం పట్టాయి.

తాజాగా సొంతగడ్డపై రెండు టెస్టుల సిరీస్‌లో బలమైన న్యూజిలాండ్‌ను వైట్‌వాష్ చేసి అదరహో అనిపించింది. అమ్మో.. శ్రీలంకనా.? తక్కువ అంచనా వేయొద్దు బాస్! అనుకునేలా ప్రత్యర్థి జట్లకు హెచ్చరికలు పంపింది. దాంతో, లంక సెలెక్టర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. శ్రీలంక జట్టును గాడీలో పెట్టి, అద్భుత విజయాలతో అబ్బురపరిచిన సనత్ జయసూర్య ను పూర్తి స్థాయి కోచ్‌గా నియమించారు.

ఇప్పటివరకూ తాత్కాలిక కోచ్‌గా సేవలందించిన జయసూర్య ఇక ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ వెటరన్ క్రికెటర్ 2026 మార్చి వరకూ ఆ పదవిలో కొనసాగుతారని సోమవారం లంక బోర్డు తెలిపింది. ఈ దిగ్గజ ఆటగాడి సలహాలతో, సూచనలతో చాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచే దిశగా శ్రీలంక జట్టు అడుగులేస్తోంది.

పూర్వ వైభవం తెచ్చేందుకు..

వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన టీ20 వరల్డ్ కప్‌లో లంక లీగ్ దశలోనే ఇంటికి వెళ్లింది. దాంతో, 'నేను ఈ జట్టుకు కోచ్‌గా ఉండలేనంటూ' క్రిస్ సిల్వర్‌హుడ్ పదవికి రాజీనామా చేశాడు. వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ .. ఆ మరుసటి ఏడాది పొట్టి ప్రపంచ కప్ వంటి మెగా టోర్నీలు ఉండడంతో లంక బోర్డు దేశీయ కోచ్ వైపే మొగ్గు చూపింది. వరల్డ్ కప్ హీరో అయిన జయసూర్యను సంప్రదించింది. మసకబారుతున్న లంక క్రికెట్‌కు పూర్వ వైభవం తెచ్చేందుకు తాను 'సిద్ధమే' అంటూ జయసూర్య ఒకే చెప్పేశాడు.

మొదట సెప్టెంబర్‌లో లంక జట్టు ఇంగ్లండ్ పర్యటన వరకు అతడు కోచ్‌గా ఉంటాడని, అతడు జాతీయ జట్టును చక్కగా నడిపిస్తాడని నమ్ముతున్నామని అని బోర్డు వివరించింది. అనుకున్నట్టే జయసూర్య తన మార్క్ చూపించి జట్టును గెలుపు పట్టాలెక్కించాడు. అందుకని అతడిని పూర్తి స్థాయి ప్రధాన కోచ్‌గా లంక బోర్డు నియమించింది.

# 'రోహిత్ శర్మ 2027 ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం

## చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్

**విశ్వంభర(క్రీడా విభాగం) :** టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై అతడి చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. రోహిత్ 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడే అవకాశాలున్నాయని పేర్కొన్నాడు. హిట్‌మ్యాన్ ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ సాధించిన తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో టీమ్‌ఇండియా ఫైనల్ చేరే అవకాశముంది. ఈ టోర్నీ ఫైనల్ తర్వాత రోహిత్ వన్డేలు, టెస్టులకు వీడ్కోలు పలుకుతాడని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రోహిత్ చిన్ననాటి కోచ్ స్పందించాడు.

''రోహిత్ శర్మ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తాడని నేను చెప్పడం లేదు. అయితే, అతనికి వయసు మీద పడుతున్నందున టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని అనిపిస్తోంది. వన్డే క్రికెట్‌కు పూర్తిగా ఫిట్‌గా ఉండటం కోసం అతడు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. అయితే, 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడతాడని నేను 100 శాతం నమ్ముతున్నా. అతడు క్రికెట్ అద్భుతంగా ఆడుతున్నాడు'' అని దినేశ్ తెలిపాడు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ కుటుంబంతో కలిసి ఎంజాయ్ చేస్తున్నాడు. ఈ నెల 16 నుంచి కివీస్‌తో ప్రారంభంకానున్న మూడు టెస్టుల సిరీస్‌లో అతడు బరిలోకి దిగనున్నాడు. బీసీసీ త్వరలోనే జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది.



# షూటర్ అవుతానని అస్సలు అనుకోలేదు: మను బాకర్

**విశ్వంభర (క్రీడా విభాగం) :** పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ పతకాలతో అదరగొట్టిన యువ షూటర్ మను బాకర్ తన కెరీర్ గురించి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించింది. తాను అసలు షూటర్ అవుతానని అనుకోలేదని పేర్కొంది. తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన మను.. టోక్యో ఒలింపిక్స్‌లో పలు సందర్భాల్లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. 'మొదట్లో కెరీర్‌పై స్పష్టత ఉండేది కాదు. ఎప్పుడూ విభిన్నమైన వాటిని ప్రయత్నిస్తూనే ఉండేదాన్ని, భిన్నమైన క్రీడలపై ఆసక్తి చూపించేదాన్ని. కానీ జీవితంలో నేను కోరుకునేది ఒక్కటే.. ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలనుకోవడం. ఏదైనా మంచి పని చేయాలనుకోవడం. పోటీని ఎదుర్కోవడం అంటే నాకు ఇష్టం. అలా షూటింగ్‌పై ఆసక్తి పెంచుకొని.. దాన్నే నేర్చుకున్నా'' అని చెప్పుకొచ్చింది. మిగతా వారి కంటే ఎప్పుడూ ఉత్తమంగా రాణించాలనుకోవడం, గెలుపు కోసం కాకుండా.. మెరుగైన ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టేదాన్నని ఈ సందర్భంగా తెలిపింది.

2020 టోక్యో ఒలింపిక్స్ షూటింగ్‌లో తుపాకీ మొరాయించడంతో అర్ధంతరంగా వెనుదిరగడం తనకు ఇప్పటికీ గుర్తేనని మను పేర్కొంది. ఆ బాధ నుంచి బయట పడడానికి తన తల్లి, కోచ్‌లే కారణమంది. ఆ బాధలో తన కెరీర్‌ని వదిలేయాలనుకున్నప్పుడు అమ్మ, నా కోచ్ జస్పాల్ రాణా తనలో ధైర్యాన్ని నింపి మూలస్తంభాలుగా నిలిచారని తెలిపింది. కుందేలు తాబేలు కథలో మాదిరిగా తాబేలు నెమ్మదిగానైనా లక్ష్యం దిశగా వెళితే విజయం దాసోహం అవుతుందనేది తాను విశ్వసిస్తానని చెప్పుకొచ్చింది.

# వాహన అమ్మకాలకు పండగ కళ



**ఢిల్లీ:** ప్రస్తుత పండగల సీజన్‌లో అమ్మకాలు పుంజుకోవచ్చని వాహన కంపెనీలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిణామంతో మొత్తంగా వినియోగదారు సెంటిమెంట్ మెరుగై, ఏడాదిలో మిగతా కాలమంతా అదే జోరు కొనసాగొచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని నెలలుగా గిరాకీ నెమ్మదించి, కంపెనీలుడీలర్ల వద్ద వాహన నిల్వలు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. వీటికి ఆఫర్లు ఇవ్వడంతో పాటు కొత్త మోడళ్లను ఆవిష్కరించడం ద్వారా వినియోగదారులను ఆకట్టుకునేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఆయా కంపెనీల అంచనాలు ఎలా ఉన్నాయంటే..


కియా ఇండియా: గత 34 నెలలుగా అంతంత మాత్రంగా ఉన్న వాహన విక్రయాలు, దసరాదీపావళి సీజన్‌లో మెరుగుపడే అవకాశం ఉందని కియా ఇండియా నేషనల్ హెడ్ (అమ్మకాలు, మార్కెటింగ్) హర్దీప్ సింగ్ బరార్ పేర్కొన్నారు. సెప్టెంబరులో బుకింగ్‌లు బాగున్నాయని, అక్టోబరు పండగల సమయంలో గతేడాదితో పోలిస్తే 510% విక్రయాల వృద్ధి ఆశిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది జనవరి ఏప్రిల్‌లో ప్రయాణికుల వాహన విక్రయాలు 7% వృద్ధి సాధించగా, మేసెప్టెంబరులో అమ్మకాలు 23% తగ్గడంతో నిల్వలు పేరుకుంటున్నాయని వెల్లడించారు.

నిస్సాన్ మోటార్: మూడు కఠినమైన నెలల తర్వాత, దసరాదీపావళి సీజన్‌పై వాహన పరిశ్రమపై ఆశలు పెట్టుకుందని నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరభ్ వత్సా తెలిపారు. ప్రస్తుత త్రైమాసికంలో అమ్మకాలు బట్టి, మిగతా ఏడాది ఆధారపడి ఉందన్నారు.

టయోటా కిర్లోస్కర్: ప్రస్తుతం కార్లు కొనేవారితోపాటు, కొత్త మోడళ్ల వివరాలు తెలుసుకోవడానికి వస్తున్న వారి సంఖ్య పెరిగిందని టయోటా కిర్లోస్కర్ మోటార్ ఉపాధ్యక్షుడు శబరి మనోహర్ (సేల్స్‌సర్వీస్‌వినియోగ కార్లు) పేర్కొన్నారు. గిరాకీని అందుకునేందుకు ఉత్పత్తి కార్యకలాపాల్లో మార్పులు చేశామని, మూడో షిఫ్ట్ ప్రవేశపెట్టామన్నారు. దీంతో అధిక గిరాకీ ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వంటి మోడళ్లకు నిరీక్షణ సమయం తగ్గిందన్నారు. పర్యావరణహిత కార్లపై ఆసక్తి పెరుగుతోందని, ద్వితీయ, తృతీయ శ్రేణి ప్రాంతాల్లోనూ ఈ ధోరణి కనిపిస్తోందని వివరించారు.

మారుతీ సుజుకీ ఇండియా: కొన్ని పరిమిత కాల ఎడిషన్ మోడళ్లను తీసుకురావడం ద్వారా అమ్మకాలు పెంచుకోవాలని చూస్తున్నట్లు మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అమ్మకాలు, మార్కెటింగ్) పార్థో బెనర్జీ వెల్లడించారు. వినాయక చవితి నుంచి కృష్ణాష్టమి మధ్య అమ్మకాలు పెంచుకున్నామని, తమ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నట్లు తెలిపారు. టాటా మోటార్స్: సెప్టెంబరు చివరకు చూస్తే, నెలవారీ వాహన రిజిస్ట్రేషన్‌లు పుంజుకున్నాయని, రాబోయే రోజుల్లో ఇదే ధోరణి ఉండొచ్చని టాటా మోటార్స్ ఎండీ (పాసింజర్ వెహికల్స్) శైలేశ్ చంద్ర తెలిపారు. వినియోగదారుల అభిరుచుల ఆధారంగా కొత్త మోడళ్లను తీసుకొస్తున్నామని, డీలర్ల వద్ద సరిపడా వాహనాలు ఉంచామని అన్నారు.

# మరో కొత్త సిమెంట్ కంపెనీపై అదానీ కన్ను





**ఢిల్లీ:** దేశంలో తమ సిమెంట్ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు అదానీ గ్రూప్ సిద్ధమైంది. జర్మనీకి చెందిన హైడెల్‌బర్గ్ మెటీరియల్స్ ఇండియన్ యూనిట్ హైడెల్‌బెర్గ్ సిమెంట్ ఇండియాను కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అదానీ గ్రూప్ కంపెనీ అయిన అంబుజా సిమెంట్ ద్వారా రూ.10వేల కోట్లకు కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలిసింది. అదానీ గ్రూప్ కొనుగోలు వార్తల నేపథ్యంలో హైడెల్‌బెర్గ్ ఇండియా షేర్లు సోమవారం దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 18 శాతం మేర లాభపడ్డాయి. బీఎస్ఈలో 17.95 శాతం లాభంతో 52 వారాల గరిష్ఠ స్థాయికి రూ.257.85 చేరింది. అటు ఎన్ఎస్ఈలోనూ షేరు ధర రూ.258ని తాకింది. తర్వాత షేరు ధర క్షీణించింది. అటు అంబుజా సిమెంట్ షేర్లు మాత్రం 2.21 శాతం మేర పతనమయ్యాయి. దేశంలో సిమెంట్ రంగంలో అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యంతో అదానీ గ్రూప్ దూసుకెళుతోంది. 2022లో అంబుజా, ఏసీసీని హోల్సిమ్ గ్రూప్ నుంచి కొనుగోలు చేసిన అదానీ గ్రూప్.. తర్వాత పెన్నా, సంఘీ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసింది. మరిన్ని కంపెనీల్లో వాటాల కొనుగోలుకు సిద్ధమవుతోంది. తద్వారా సిమెంట్ రంగంలో అగ్రగామిగా ఉన్న బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌ను దాటేసి నంబర్ 1 స్థానాన్ని ఆక్రమించాలనుకుంటోంది. అటు అల్ట్రాటెక్ సైతం విస్తరణ పథంలో నడుస్తోంది. మరోవైపు హిడెల్ బెర్గ్ సిమెంట్ కంపెనీ మైసెమ్, జువారీ సిమెంట్స్ పేరిట దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# అమెజాన్ చేతికి ఎంఎక్స్ ప్లేయర్




**ఢిల్లీ:** ప్రముఖ ఇకామర్స్ దిగ్గజం అమెజాన్ తన వీడియో స్ట్రీమింగ్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తృతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా దేశీయ ఫ్రీ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ఎంఎక్స్ ప్లేయర్‌ను కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీన్ని తమ ప్రకటనలతో కూడిన ఓటీటీ సేవలందించి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మినీటీవీలో విలీనం చేసి అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌గా తీసుకొచ్చినట్లు వెల్లడించింది. ఎంతకు కొనుగోలు చేశారనే వివరాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులకు ఉచితంగా ప్రీమియం కంటెంట్‌ను అందించనున్నట్లు అమెజాన్ ఈ సందర్భంగా తెలిపింది. ఎంఎక్స్ ప్లేయర్ సేవలను యాప్, అమెజాన్.ఇన్ షాపింగ్ యాప్, ప్రైమ్ వీడియో, ఫైర్ టీవీ కనెక్టెడ్ టీవీల్లో వీక్షించొచ్చని అమెజాన్ తెలిపింది. అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ విలీనం ఆటోమేటిక్‌గా జరిగిపోతుందని, ఇందుకోసం యాప్‌ని రీ ఇన్‌స్టాల్ గానీ, అప్‌గ్రేడ్ గానీ చేయాల్సిన అవసరం ఏమీ లేదని పేర్కొంది. మున్ముందూ ఎంఎక్స్‌ప్లేయర్ సేవలు ఉచితంగానే కొనసాగుతాయని తెలిపింది. మరింత మందికి ఎంఎక్స్ ప్లేయర్‌ను చేరువ చేయనున్నట్లు అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ హెడ్ కరణ్ బేడీ తెలిపారు. అమెజాన్‌కు ఇది వరకే సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ఓటీటీ ప్లాట్‌ఫామ్ ప్రైమ్‌వీడియో ఉన్న విషయం తెలిసిందే.

# ఆ వార్తలు అవాస్తవం.. నేను బాగానే ఉన్నా: రతన్ టాటా



**ముంబయి:** ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా సోమవారం ఆసుపత్రికి వెళ్లారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆయన.. తన ఆరోగ్యంపై స్పష్టతనిచ్చారు. తాను బాగానే ఉన్నానని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. ఐసీయూలో చేరినట్లు వస్తున్న వార్తలను ఖండించారు. బీపీ లెవల్స్ పడిపోవడంతో 86 ఏళ్ల రతన్ టాటా ఈ ఉదయం ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి వెళ్లారు. దీంతో ఆయన ఆరోగ్యంపై కథనాలు వచ్చాయి. ఆయనను ఐసీయూలో చేర్చినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నారు. దీంతో రతన్ టాటా తన 'ఎక్స్' ఖాతాలో ప్రకటన విడుదల చేశారు. ''నా గురించి ఆలోచిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు. నా ఆరోగ్యం గురించి జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. వయసు రీత్యా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో మెడికల్ చెకప్ చేయించుకుంటున్నా. ఇందులో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను క్షేమంగానే ఉన్నా. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయొద్దని ప్రజలు, మీడియాను కోరుతున్నా'' అని ఆయన వెల్లడించారు.

# 'విశ్వం'లో నా క్యారెక్టర్ భిన్నం



గోపీచంద్, కావ్యథాపర్ జంటగా డైనమిక్ దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్ లో వస్తున్న చిత్రం 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. వేణు దోనేపూడి, టిజి విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈనెల 11న థియేటర్ లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా కావ్య థాపర్ విలేకరులతో మాట్లాడారు. "విశ్వం ఒక యూనిక్ పాయింట్తో తెరకెక్కింది. దర్శకుడు శ్రీను వైట్ల గారు తీసిన విధానం యూనిక్. లో నా పాత్ర చాలా కొత్తగా వుంటుంది. విశ్వంలో అన్నీ వైవిధ్యంగా వుంటాయి. మల్టీపుల్ లొకేషన్స్, నటీనటులు, దాదాపు 16 మంది కమేడియన్స్ ఇందులో వున్నారు. టీజర్ లో చూసినట్లు వెన్నెల కిశోర్, వీటి గణేష్ వంటివారు ఇందులో నటించారు. నా క్యారెక్టర్ భిన్నంగా డిజైన్ చేశారు. దర్శకుడు శ్రీనువైట్ల గారు సన్నివేశపరంగా సీన్స్ చెప్పి నా చేత చేయించడం అనేది పెద్ద చాలెంజింగ్ అనిపించింది. ఆయన అన్ని విషయాల్లో ఫర్ ఫెక్ట్ గా వుంటారు. సిట్యువేషన్ పరంగా సన్నివేశాన్ని వివరించే విధానంలో కొత్తదనం చూపారు. నాది చాలా స్టైలిష్ కేరెక్టర్. నేను కాస్ట్యూమ్స్ డిజైనర్ గా ఇందులో చేశాను. మోడ్రన్ గా వుండే నేటి ట్రెండ్ కు తగిన అమ్మాయిని. కనుకనే కాస్ట్యూమ్స్ పరంగా చాలా కేర్ తీసుకోవాల్సి వచ్చింది. నాకున్న ఐడియాతోనూ, కాస్ట్యూమ్స్ డిజైనర్ ఐడియాకి తోడు శ్రీనువైట్ల గారి ఐడియాతో కాస్ట్యూమ్స్ ధరించాను. హిమాచల్, మనాలి వంటి చోట్ల మంచు ప్రాంతాల్లో వర్క్ చేయడం చాలా కష్టం. అంత కష్టమైన ప్రాంతాల్లో చాలా ప్రికాషన్స్ తీసుకునేలా వారు సహకరించారు. నేను చాలా ఫాస్ట్ గా జోవియల్ గా వుంటాను. గోపీచంద్ గారు చాలా కామ్ గా ఉంటారు. సెట్లో చాలా సైలెంట్. తన పనేదో తాను చేసుకుంటారు. అందుకు భిన్నమైన కారెక్టర్ నాది. అందుకే ఆయన్నుంచి చాలా నేర్చుకున్నా. మాడ్యులేషన్ పరంగా నైతే, సిస్టమాటిక్ విషయాన్ని గ్రహించాను. ఒకరకంగా తెలుగు కూడా నేర్చుకున్నా.

### ఇక దర్శకుడి విషయానికొస్తే

శ్రీనువైట్ల గారి డెడికేషన్ కు హ్యాట్సాప్ చెప్పాలి. ఈ సినిమాలో చాలా పాత్రలున్నాయి. అందరినీ మోటివేట్ చేయడమంటే మాటలు కాదు. ప్రతివారి నుంచి ఔట్ పుట్ రాబట్టుకోవాలి. ఒకరకంగా చెప్పాలంటే శ్రీనుగారి వల్లే నేను బాగా నటించగలిగాను. అంతా నాచురల్ గా వచ్చేలా చేశారు. ముఖ్యంగా ట్రైన్ ఎపిసోడ్ చాలా నేచురల్ గా వుంటుంది. అంతమంది కమేడియన్స్ ట్రెయిన్ లో వున్నా వారంతా సన్నివేశపరంగా వుంటారు. గతంలో ఆయన చేసిన సినిమాలో ట్రైయిన్ ఎపిసోడ్ పోల్చలేం. గతం కంటే విశ్వం చాలా కొత్తగా వుంటుందని చెప్పగలను. ప్రత్యేకత ఏమంటే అందరి పాత్రలను దర్శకుడు ఎలా యాక్ట్ చేయాలో చేసి చూపించారు. అలా నాకు కూడా నా పాత్రపరంగా చెబుతూ నా శైలిని మలుచుకునే చేశారు. నా పాత్ర కూడా కామెడీ చేస్తుంది.

నటిగా అన్ని పాత్రలు చేయాలనుంది. ఇందులో గ్లామర్ పాత్ర దక్కింది. ఎటువంటి టఫ్ పాత్రనైనా చేస్తానే ధైర్యం కూడా వచ్చేసింది. సైకో కిల్లర్ తరహా పాత్రలు చేయడం టఫ్. కానీ అవి కూడా చేస్తాను. నటిగా పాత్రకు న్యాయం చేయాలి అనే నమ్ముతాను సక్సెస్, ఫెయిల్యూర్ అనేది నా చేతుల్లో లేదు. నా వరకు నేను పాత్రకు న్యాయం చేస్తాను. ఇచ్చిన పాత్రకు కష్టపడి పనిచేయడమే తెలుసు. మిగిలింది దేవుడిపై భారం వేస్తా. నేను చేసిన పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. సక్సెస్, ఫెయిల్యూర్ అనేవి ప్రతివారికీ ఉంటాయి.

ఔట్ డోర్ షూట్ లో చాలా చాలెంజింగ్ అనిపించింది. టెంపరేచర్ ఎక్కువగా వున్నప్పుడు, హిమాచల్ వంటి చోట్ల మైనస్ డిగ్రీలలో వాతావరణ వున్నప్పుడు యాక్ట్ చేయడం అనేది ఫిజికల్ చాలెంజ్. అవన్నీ చూసుకుని దేనికైనా రెడీ అన్నట్లుగా చేయగలిగాను. నాతోపాటు సాంకేతిక సిబ్బంది కెమెరాలు మోసుకుని రావడం, ఇతర సిబ్బంది కొండలు ఎక్కడం వంటివన్నీ చాలా చాలెంజింగ్ అంశాలే. కొత్త సినిమాలు లైన్ లో వున్నాయి. ఇప్పటికే మూడు సినిమాలకు సైన్ చేశాను. త్వరలో మీకు మరిన్ని విషయాలు తెలియజేస్తాను.

## పాపులర్ టూరిజం స్పాట్‌లో

# ఖరీదైన ప్రాపర్టీ కొన్న చిరంజీవి..!



సాధారణంగా సెలబ్రిటీలు తమ అభిరుచులకు తగ్గట్టుగా ఫామ్‌హౌజ్‌లు ఏర్పాటు చేసుకోవడం కొత్తేమీ కాదు. ఈ జాబితాలో టాలీవుడ్ నుంచి ముందు వరుసలో ఉంటాడు స్టార్ యాక్టర్ చిరంజీవి . ఇప్పటికే పలు చోట్ల ఫామ్‌హౌస్‌లు డిజైన్ చేయించుకున్న చిరు ఖాతాలో తాజాగా మరో అందమైన స్థలం చేరిపోయిందన్న వార్త ఒకటి టాలీవుడ్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్‌గా చిరంజీవి తమిళనాడులోని పాపులర్ టూరిజం స్పాట్ ఊటీలో కొండపైన 6 ఎకరాల ప్రాపర్టీని కొనుగోలు చేశాడని ఇన్‌సైడ్ టాక్. ఇందుకోసం చిరు ఏకంగా రూ.16 కోట్లు వెచ్చించాడట. ఈ స్థలంలో చిరంజీవి ఓ ఫామ్‌హౌజ్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నాడని సమాచారం. అంతేకాదు ఈ ప్రదేశాన్ని ఇప్పటికే సందర్శించిన రాంచరణ్‌కొణిదెల ఉపాసన.. నిర్మాణం కోసం అవసరమైన కొన్ని ఇన్‌పుట్స్ కూడా ఇచ్చారని టాక్. ఇదిలా ఉంటే చిరంజీవికి ఇప్పటికే బెంగళూరు కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు సమీపంలోని దేవనహల్లిలో ఓ ఫామ్ హౌజ్ కూడా ఉందని తెలిసిందే. హాలీడేస్, ఫెస్టివల్ సీజన్లలో కుటుంబంతో కలిసి అక్కడ సరదా సమయాన్ని ఆస్వాదిస్తుంటాడు.


## సాయి పల్లవి 'అమరన్'..

# ఫస్ట్ సింగిల్ 'హే రంగులే' రిలీజ్

శివకార్తికేయన్ , సాయి పల్లవి జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ కు చెందిన RKFI అండ్ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న చిత్రం అమరన్ .నిజ జీవిత ఘటన ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రానికి రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించగా ఈ దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ మూవీ నుంచి సాయి పల్లవి పోషించిన ఇందు ముకుంద్ ఇంట్రోను పరిచయం చేస్తూ వీడియో రిలీజ్ చేయగా తాజాగా హే రంగులే అంటూ సాగే ఓ మెలోడీ పాటను విడుదల చేశారు. ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా సింగర్స్ అనురాగ్ కలుకర్ణి, రమ్య బెహారా ఆలపించారు జీ వీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించారు.




# 'ఒక్కడు' కాంబో రిపీట్?



'ఒక్కడు' గుణశేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫ్యాన్స్‌తో పాటు ఈ సినిమాలో పని చేసిన ఆర్టిస్ట్స్ అందరికి ఎంతో ప్రత్యేకం. మహేష్ బాబుని స్టార్‌గా చేసిన ఈ సినిమా.. హీరోయిన్ భూమిక , దర్శకుడు గుణశేఖర్‌లను కూడా స్టార్‌లుగా మలిచింది. తెలుగు సినిమా విశ్లేషణ వచ్చిన ప్రతిసారి తెరమీదకి వచ్చే ఈ సినిమా ఎప్పుడు ఎదో చర్చల్లో నిలుస్తుంది. ఈ సినిమాకి మెలోడీ బ్రహ్మ 'మణిశర్మ' అందించిన మ్యూజిక్ మ్యాజిక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇవన్నీ పక్కనపెడితే ఈ మూవీ కాంబో రిపీట్ కావాలని కోరుకునే ఫ్యాన్స్ ఎంతోమంది ఉన్నారు. తాజాగా ఓ సన్నివేశం చూస్తే ఈ కాంబో రిపీట్ కానున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఆ సన్నివేశం ఏంటంటే..'శాకుంతలం' ఫ్లాప్ తర్వాత దర్శకుడు గుణశేఖర్ కాస్త గ్యాప్ ఇచ్చి మరో సినిమా మొదలుపెట్టాడు. తన భార్య 'నీలిమ గుణ' నిర్మాణంలో 'యుఫోరియా' అనే యూత్ ఫుల్ సోషల్ డ్రామాని తెరెకెక్కిస్తున్నాడు. మరోవైపు ఈ సినిమా యూనిట్ కాస్టింగ్‌పై ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో భూమిక ఈ మూవీలో కీలక పాత్రలో నటించనుంది అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. వాస్తవానికి 'ఒక్కడు' తర్వాత ఆ రేంజ్ సక్సెస్‌ని తిరిగి చూడని డైరెక్టర్ గుణశేఖర్‌కి ఈ సినిమా ద్వారా అదృష్టం తిరిగొస్తుందా అనేది వేచిచూడాల్సింది.

# వాట్ నెక్స్ట్ పరుశురాం.. హీరో అతనేనా

'ఫ్యామిలీస్టార్' తర్వాత పరశురామ్ సినిమా ఏంటన్న చర్చ కొంతకాలంగా జరుగుతోంది. ఇప్పటికే ఆయన కార్తి కోసం ఓ కథ రెడీ చేసుకొన్నారు. గతంలో కూడా ఈ విషయాన్నీ అయన చెప్పారు. అయితే... ఎందుకనో ఆ సినిమా కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు సిద్దు జొన్నలగడ్డతో సినిమా చేయడానికి దాదాపుగా రంగం సిద్ధమైందన్నది టాక్ వినిపిస్తోంది. దిల్ రాజు బ్యానర్‌లో ఈ చిత్రం రూపొందించే అవకాశాలు ఉన్నాయి.


సిద్దు జొన్నలగడ్డతో దిల్ రాజు ఓ సినిమా చేయాలని ఒక కమిట్మెంట్ ఉంది. అడ్వాన్స్ కూడా ఇచ్చారని సన్నిహితుల నుంచి సమాచారం. 'ఫ్యామిలీస్టార్' చేసేటప్పుడే దిల్ రాజు కాంపౌండ్ లో మరో సినిమా చేయడానికి పరశురామ్ అంగీకరించారని టాక్.

అయితే కార్తి కోసం అనుకొన్న కథే... ఇప్పుడు సిద్దుతో చేస్తున్నారా? లేదంటే ఆ కథని పక్కన పెట్టి కొత్త కథతో ఈ ప్రాజెక్ట్ ముందుకు తీసుకెళ్తున్నారా? అన్నది తే;ఇయాల్సి ఉంది. సిద్దు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ తో ఓ సినిమా చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో 'తెలుసు కదా' అనే మరో ప్రాజెక్టు నడుస్తోంది. ఇవి రెండూ దాదాపుగా పూర్తి కావచ్చాయి. వీటి తరవాతే.. పరశురామ్ దర్శకత్వంలో సినిమా మొదలయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.





# శ్రీకాంత్‌కి 'నో' చెప్పిన ప్రొడ్యూసర్



హీరో శ్రీకాంత్ యవ్వనంలో ఉన్నప్పుడు అటు కుర్రకారుల్లో, ఇటు ఫ్యామిలీ ఆడియెన్స్‌ల్లో మంచి క్రేజ్ సంపాదించుకొని టాలీవుడ్ టాప్ స్టార్ హీరోలలో ఒకరిగా చలామణి అయ్యాడు. ప్రస్తుతం కూడా కెరీర్లో ఏ మాత్రం గ్యాప్ తీసుకోకుండా అద్భుతమైన క్యారెక్టర్లు చేస్తూ రాణిస్తున్నాడు.

దీంతో అప్పట్లోనూ, ఇప్పట్లోనూ నిర్మాతలకి శ్రీకాంత్ మంచి ఛాయిస్‌గానే నిలిచాడు. అయితే శ్రీకాంత్ కెరీర్‌లోనే అత్యుత్తమ చిత్రాలలో ఒకటిగా నిలిచినా ఓ సినిమాకి ప్రొడ్యూసర్లు తనని వద్దని ఫోర్స్ చేశారట కానీ.. ఆ చిత్ర దర్శకుడు చేసిన హైరానా వల్లే శ్రీకాంత్‌ని ఓకే చేశారట. ఇంతకీ ఆ సినిమా ఏంటి.. అక్కడ ఏం జరిగిందంటే..ప్రస్తుతం ఇండస్ట్రీలో రీ రిలీజ్‌ల సందడి కొనసాగుతోంది. గత రెండు నెలల్లోనూ మహేష్‌బాబు 'మురారి', పవన్ కళ్యాణ్ 'గబ్బర్ సింగ్' సినిమాలు కలెక్షన్ల జల్లు కురిపించాయి. ఈ నేపథ్యంలోనే కృష్ణవంశీ సెన్సేషనల్ మూవీ 'ఖడ్గం' రీ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేసింది. వాస్తవానికి ఈ సినిమాని గత నెలలోనే రిలీజ్ చేయాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల చేత ఈ నెల 18కి వాయిదా పడింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ మీటింగులో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. 'మొదటట్లో ఈ సినిమా ప్రొడ్యూసర్ మధుమురళి గారు నన్ను ఈ సినిమాకి వద్దన్నారని, ఎవరైనా పెద్ద స్టార్ హీరో అయితే బెటర్ అని అన్నారు. కానీ.. డైరెక్టర్ కృష్ణవంశీ మాత్రం శ్రీకాంతే కరక్ట్ అని పట్టుబడటంతో ఈ సినిమా చేశానని' చెప్పుకొచ్చారు. అలాగే సినిమా రిలీజై ఇన్నేళ్ళైనా ఇప్పుడొస్తున్న చాలా దేశభక్తి చిత్రాల కంటే ఖడ్గం సినిమా చాలా మిన్న అని శ్రీకాంత్ అభిప్రాయపడ్డారు. 2002లో రిలీజైన ఈ సినిమా ఆగష్టు 15న, జనవరి 26న ఇప్పటికి ప్రతి ఇంట్లో ప్రసరమవుతుంది. ఈ సినిమాలో శ్రీకాంత్‌తో పాటు రవితేజ, ప్రకాష్ రాజ్, ఉత్తేజ్, బ్రహ్మజీ, సోనాలి బింద్రే మరియు సంగీత కీలక పాత్రల్లో నటించగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

# ఈ చిన్న తప్పులే.. జీవితాన్ని డేంజర్‌లో పడేస్తాయి..



తక్కువగా నీరు తాగడం ఏమాత్రం మంచి అలవాటు కాదని నిపుణులు చెబుతున్నారు. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు సరిపడ నీరు తాగకపోవడమే కారణమని నిపుణులు చెబుతున్నారు. శరీరాన్ని నిత్యం హైడ్రేట్‌గా ఉండాలంటే నీరు క్రమంతప్పకుండా తీసుకోవాలి. ప్రతీరోజూ కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీటిని తీసుకోవాలి. శరీరంలో నీరు తాగితే అలసట, తలనొప్పి వంటి సమస్యలకు దారి తీస్తుందని చెబుతుంటారు. తీసుకునే ఆహారం మంచిది అయి ఉండాలన్న దాంట్లో ఎంత వరకు నిజం ఉందో తీసుకునే సమయం విషయంలో కూడా అంతే జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. రాత్రుళ్లు ఆలస్యంగా భోజనం చేయడం వల్ల జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. ఇది ఊబకాయం, అసిడిటీ వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. మానసిక ఒత్తిడి కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి పెరిగితే అది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. అందుకే యోగా, మెడిటేషన్ వంటి వాటిని కచ్చితంగా రోజువారీ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. శారీరక శ్రమ చేయకపోవడం కూడా మంచి అలవాటు కాదని నిపుణులు చెబుతున్నారు. ప్రతీ ఒక్కరూ కచ్చితంగా రోజూ వాకింగ్ చేయడం లేదా ఏదో ఒకరకమైన శారీరక శ్రమ చేయాలి. శారీరక శ్రమను పూర్తిగా తగ్గించడం వల్ల గుండె జబ్బులు, షుగర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.తీసుకునే ఆహారంలో విషయంలో చేసే తప్పులు కూడా అనారోగ్యానికి దారి తీస్తాయి. ఇది కూడా మంచి అలవాటు కాదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జంక్‌ఫుడ్, స్నాక్స్ తీసుకోవడాన్ని వీలైనంత వరకు తగ్గించాలని అంటున్నారు. ఈ రకమైన ఫుడ్‌ను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఇది తీవ్రమైన వ్యాధులకు దారి తీస్తాయి.

# కడుపులో గ్యాస్, ఛాతిలో మంట.. ఈ ప్రాణాంతక వ్యాధికి సంకేతం కావొచ్చు



తీసుకుంటున్న ఆహారంలో మార్పులు, జీవన విధానంలో మార్పులు కారణం ఏదైనా ఇటీవల కడపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా గ్యాస్, అజీర్తి, గ్యాస్, ఛాతిలో మంట వంటి సమస్యల బారిన పడుతోన్న వారి సంఖ్య పెరుగుతోంది. అయితే ఇది చిన్న సమస్యే అయినా కొన్ని సందర్భాల్లో మాత్రం తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కొన్ని లక్షణాలు క్యాన్సర్‌కు ముందస్తు లక్షణాలు చెప్పొచ్చని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కొలొరెక్టల్ క్యాన్సర్ బారిన పడుతోన్న వారి సంఖ్య పెరుగుతోంది. దీనినే పెద్దపేగు క్యాన్సర్‌కుగా కూడా చెబుతుంటారు. అయితే ఈ వ్యాధిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులభతరమవుతుందని అంటున్నారు. కొన్ని ముందస్తు లక్షణాల ఆధారంగా పెద్దపేగు క్యాన్సర్‌ను గుర్తించవచ్చని అంటున్నారు. ఇంతకీ పెద్ద పేగు క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే ఎలా గుర్తించాలి.? దాని లక్షణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

పేగు కదలికల్లో తీవ్రమైన మార్పులు కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మలబద్ధకం లేదా కడుపు పూర్తిగా శుభ్రం కాలేదన్న భావన పదేపదే కలగడం వంటివి పెద్ద పేగు క్యాన్సర్‌కు ముందస్తు లక్షణంగా భావించాలని అంటున్నారు. అదే విధంగా మలంలో రక్తం కనిపించడం కూడా కొలొరెక్టల్ క్యాన్సర్ ముందస్తు లక్షణంగా బావించాలని అంటున్నారు. ఇక ఎలాంటి డైటింగ్ పాటించకపోయినా బరువు తగ్గితే అది కొలెరెక్టల్ క్యాన్సర్‌కు సంకేతంగా భావించాలి. ఉన్నపలంగా ఎక్కువ మొతంతో బరువు తగ్గితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఇక నిరంతరం కడుపు నొప్పి, తిమ్మిరం వంటి లక్షణాలు కనిపించినా.. ముఖ్యంగా పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి వేధిస్తుంటే, కడుపు దీర్ఘకాలంగా ఉబ్బరంగా ఉంటున్నా, కడుపులో నిరంతరం అసౌకర్యంగా ఉంటున్నా జాగ్రత్తపడాలని అంటున్నారు. ఇక దీర్ఘకాలికంగా అలసటతో ఇబ్బంది పడుతున్నా అలర్ట్ అవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక పెద్దపేగు క్యాన్సర్‌కు నోటిలోని ఫ్యూసోబాక్టీరియం న్యూక్లియేటమ్ అనే బ్యాక్టీరియా కారణమని పరిశోధనల్లో వెల్లడైంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com